# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 29, డిసెంబర్ 2023 16 పేజీలు


## సమర్థవంతంగా పోలీస్ యంత్రాంగం పనిచేసింది

- అసెంబ్లీ ఎన్నికలను సమిష్టి కృషితో సక్సెస్ చేశాం
- ఇయర్ రౌండప్ పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ




9వ పేజీలో...




2లో..

## దశాబ్ద కాలం తరువాత ఎర్రజెండాకు అవకాశం

### సింగరేణిలో గుర్తింపు యూనియన్‌గా ఎఐటియుసి

కొత్తగూడెం, ప్రభాతవార్త.

ఒక దశాబ్ద కాలం తరువాత సింగరేణిలో కార్మికులు ఎర్ర జెండాను ఎన్నుకున్నారు. 2007 ఎన్నికలలో గెలుపొందిన ఎఐటియుసి ఆ తరువాత జరిగిన రెండు పర్యాయాలు వరుసగా టిబిజికెఎస్ విజయం సాధించింది. ఆ తరువాత 2023 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికలలో తిరిగి ఎఐటియుసి మంచి మెజారిటీతో ఓవర్ ఆల్ సింగరేణి గుర్తింపు యూనియన్‌గా ఎన్నిక య్యింది. రెండు రోజుల క్రితం జరిగిన ఎన్నికలలో ఎఐటియుసి గుర్తింపు



## ప్రతిష్టాత్మకంగా.. ప్రజాపాలన

ఆరు గ్యారంటీల పథకం అమలకు శ్రీకారం

అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులు స్వీకరించండి

జనవరి 6 వరకు గడువు

జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, డిసెంబర్ 28, ప్రభాత వార్త : ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలనలో భాగంగా 6 గ్యారంటీలను అమలు చేసేందుకు ఈ నెల 28

## ఛైర్మెన్ పదవి సత్తుపల్లి వ్యాపారికా ?

8వ పేజీలో...



పామాయిల్ రైతుల్లో అప్పుడే అసమ్మతి

ఏకపక్ష నిర్ణయాలు సరికాదంటున్న సీనియర్లు

ఐఎఎస్‌లతోనే కొనసాగించాలని మరో ప్రతిపాదన

నామినేటెడ్ పోస్టుల వల్లే అవినీతి ఆరోపణలు

అశ్వారావుపేట–ప్రభాతవార్త

ఇందుకు ఎలాంటి ఆధారాలూ లేవుగానీ..,తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌కి కొత్త ఛైర్మెన్‌గా సత్తుపల్లి ప్రాంతానికి చెందిన ఓ ప్రముఖ వ్యాపారి పేరు తెరమీదకొచ్చింది. ఈ వార్త పామాయిల్ రైతుల్లో దావానలంలా వ్యాపిస్తున్నది. దీంతో సీనియర్ రైతులమధ్యన భిన్నాబిప్రాయాలు అదే సమయంలో మెజారిటీ వారిలో అసమ్మతి రాగాలు ఊపందుకున్నాయి. సదరు వ్యాపారి దశాబ్దాల కాలంగా ఓ ప్రఖ్యాత రాజకీయవేత్తకు ఆత్మబంధువు. వదంతులకు ఈ కారణమే ఊపిరిపోస్తున్నది.



2వ పేజీలో...

## వృద్దురాలి మెడలో గొలుసు లాక్కెళ్లిన దుండగులు

కొణిజర్ల డిసెంబర్ 28 ప్రభాత వార్త : మండల పరిధిలో గల లాలాపురం గ్రామానికి చెందిన నున్న సావిత్రమ్మ వయసు 60 గురువారం మధ్యాహ్నం గ్రామంలోని

## టెండర్ వేస్తే దాడులా?

ఖమ్మం పాత బస్టాండ్ వద్ద నిత్య ఘర్షణలు

చోద్యం చూస్తున్న పోలీసులు

16లో..






## గ్యారెంటీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించాలి

దరఖాస్తుల కొరత లేకుండా చర్యలు

చేపట్టాలి : ఎమ్మెల్యే కూనంనేని

8వ పేజీలో...

## ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన

(మొదటి పేజీ తరువాయి..)

నుండి వచ్చే నెల 6 వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. గురువారం జిల్లాలో 104 గ్రామపంచాయితీల్లో, 18 వార్డులలో గ్రామ సభల ద్వారా 25,531 దరఖాస్తులను స్వీకరించామన్నారు. గ్రామ సభల రోజు దరఖాస్తులు సమర్పించని వారు ఆందోళన చెందకుండా తరువాత రోజుల్లో కూడా ఆయా గ్రామ పంచాయితీల్లో, వార్డుల్లో సిబ్బంది అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. రైతు భరోసాకు రైతులంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో రైతు, కౌలు రైతు స్వంత భూమితో పాటు ఇతర భూములు కౌలు తీసుకున్న వారు రెండు ఆప్షన్‌లలో టిక్ చేయాలన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి కొత్త రేషన్ కార్డు దరఖాస్తుదారులు కుటుంబ సభ్యులకు సంబంధించిన యజమాని కార్డునెంబరు నమోదు చేయాలన్నారు. ఎవరికైనా దరఖాస్తు ఫారం అందని పక్షంలో ప్రభుత్వ వెబ్‌సైట్, ఇతర సామాజిక మాధ్యమాల్లో సైతం అందుబాటులో ఉంటుందని ప్రింటు తీసుకొని దరఖాస్తును పూర్తిగా చదివి పూరించి సమర్పించాలన్నారు. ఇతర ధృవపత్రాల అవశ్యకత ఉండదని రేషన్ కార్డు, ప్రస్తుతం ఉన్న ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులను దరఖాస్తుతో జతపర్చాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జెడ్పి సిఇఒ అప్పారావు, డిపిఒ హరికిషన్ పాల్గొన్నారు.



## దశాబ్ద కాలం తరువాత ఎర్ర జెండాకు అవకాశం

(మొదటి పేజీ తరువాయి..)

అదేవిధంగా ఏఐటియుసి ఆర్జీ 1, 2, మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్, డివిజన్లలో గెలుపొంది 16,177 ఓట్లు సాధించి, 1999 ఓట్ల ఆధిక్యత సాధించింది. అయితే మూడవ స్థానంలో సిఐటియు 3710 ఓట్లు సాధించింది. 1298 ఓట్లతో టిబిజికెఎస్ నాల్గవ స్థానంలో నిలిచింది. ఇక అయిదవ స్థానంలో 947 ఓట్లు సాధించి, హెచ్ఎంఎస్ నిలువగా, ఆరవ స్థానంలో 917 ఓట్లతో బిఎంఎస్ నిలిచింది. అయితే మొత్తం ఓట్ల సంఖ్య 39,773 కాగా, ఇందులో 37451 ఓట్లు పోలయ్యాయి. అయితే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోయినందు వల్ల టిబిజికెఎస్ ఎన్నికలలో పోటీలో ఉండలేదు. టిబిజికెఎస్ పోటీలో ఉంటే ఫలితాల ప్రభావం మరో రకంగా ఉండేదని కార్మికులు, పరిశీలకులు భావిస్తున్నారు.

# అర్హులకు ప్రభుత్వ పథకాలు

### అభయ హస్తం పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** అర్హులకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చేందుకు ప్రజాపాలన కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, నగరంలోని 29వ వార్డు ప్రొ. జయశంకర్ పార్క్, ముదిగొండ మండలం ఖానాపురం, నేలకొండపల్లి మండలం ఆరెగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన సభల్లో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్ తో కలిసి పాల్గొన్నారు. సభ ఏర్పాట్లు, కౌంటర్లు, స్వీకరించిన దరఖాస్తులు, ఏ ఏ పథకాలకు సంబంధించి దరఖాస్తుల్లో పేర్కొంటున్నది కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు, రశీదు తీసుకుంటున్నది లేనిది ప్రజలను అడిగి, రశీదు తప్పక తీసుకొని, భద్రపర్చుకోవాలని తెలిపారు. కౌంటర్లలో విధులు నిర్వర్తించే అధికారులకు, ప్రజల నుండి వచ్చే దరఖాస్తుల్లో, అన్ని వివరాలు పొందుపర్చారా, వదిలిన వివరాలు అవసరం లేదని వదిలేశారా, పరిశీలించి తీసుకోవాలని, ప్రజల సందేహాలు నివృత్తి చేయాలని తెలిపారు. జిరాక్స్ తీసిన అప్లికేషను ఫారాలు పూరించి సమర్పించ వచ్చని తెలిపారు. సభల్లో ముందస్తుగా ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశం వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజా పాలన సభలు నిర్వహించేందుకు 62 బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం వార్డులు మరియు గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజలు వచ్చి దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తు ఫారంలు ప్రతి ఇంటికి సరఫరా చేస్తున్నామని దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దఖాస్తును నింపి సభ వద్దకు రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు చేస్తే సరిపోతుందని, అన్ని పథకాలకు సంబంధించి కుటుంబం యూనిట్ గా ఒక దరఖాస్తు మాత్రమే సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సభ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు, దరఖాస్తు నింపడంలో అధికారుల సహాయం పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రజల దగ్గర ఉన్న ఆధార్, రేషన్ కార్డుల జిరాక్ ప్రతులు సమర్పించాలని, ఆదాయం, కమ్యూనిటీ సర్టిఫికెట్లు అడగడం లేదని ఆయన అన్నారు. దరఖాస్తుల్లో పొందుపరిచిన వివరాల డాటా నమోదు చేసుకొని, ప్రభుత్వం పథకాల అమలులో అర్హులకు వర్తింపజేస్తామని ఆయన అర్హప్రజల వద్దకు పాలన తేవాలని, వారి వద్దకు వెళ్లి దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రజాపాలన సభ సమయంలో అందుబాటులో లేని వారు ఎటువంటి ఆందోళన చెందవద్దని, 6 జనవరి వరకు తమ దరఖాస్తులు వార్డ్, గ్రామ పంచాయతీల్లో అందజేయవచ్చని ఆయన అన్నారు. షెడ్యూల్ విషయమై ముందస్తు గా టాం టాం ద్వారా స్వచ్ఛ ఆటోలు, వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని ఆయన తెలిపారు. అర్హులు ఒక్కరు మిగిలి పోకూడదని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాల అబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం బాధ్యతగా, చిత్తశుద్ధితో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఒక సువర్ణ అవకాశంగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఒ అప్పారావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, ఖమ్మం 29వ డివిజన్ కార్పోరేటర్ కె. సరిత, ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, ఖమ్మం మునిసిపల్ సహాయ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, ముదిగొండ జెడ్పిటిసి దుర్గ, ఖానాపురం సర్పంచ్ ఉష, ఆరెగూడెం సర్పంచ్ రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలో గొలుసు లాక్కెళ్లిన దుండగులు

(మొదటి పేజీ తరువాయి..)



పల్లిపాడు ఏనుకూరు హైవై రోడ్డు ప్రక్కన నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో అటుగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు వెనుక వైపు నుండి మోటార్ బైక్ పై వచ్చి సావిత్రమ్మ మెడలో ఉన్న మూడు తులాముల బంగారు గొలుసు లాక్కొని వెళ్ళినారని బాధితురాలు వాపోయినది. ఈ ఘటనపై బాధితురాలైన సావిత్రమ్మ స్థానిక కొనిజర్ల మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై శంకర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హైవే రోడ్ల పైన వంటరిగా వెళ్లే మహిళలు అపరిచిత , అనుమానాస్పద వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ నేటి షెడ్యూల్

**ఖమ్మం,డిసెంబర్ 28, ప్రభాతవార్త :** ప్రజాపాలన రెండవ రోజు (29.12.2023) శుక్రవారం జిల్లాలో 21 మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలోని 121 ప్రదేశాలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం మండల, గ్రామ, మున్సిపాలిటీలలో గ్రామ సభల నిర్వహణ జరుగుతుందన్నారు. ఉదయం షెడ్యూల్ లో 8 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు బోనకల్ మండలంలో సీతానగరం, గార్లపాడు, చింతకాని మండలం రైల్వేకాలనీ, నర్సింహాపురం, ఏన్కూరు మండలం జన్నారం ఎస్టీ కాలనీ, కల్లూరి మండలం ముగ్గువెంటాపురం, లింగాల, తాళ్లూరు, కామేపల్లి మండలం రుక్కితండా, బస్వీనగర్, ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల, గూడూరుపాడు, కొణిజర్ల మండలం లక్ష్మీపురం, చిన్న మునగాల, కూసుమంచి మండలం ధర్మతండా, అజ్మీరాంతండా, గైగోళ్లపల్లి, మధిర మండలం తొండల గోపవరం, జాలిముడి, మాటూరు మధిర మున్సిపాలిటీ 14వ వార్డు, ముదిగొండ మండలం వల్లాపురం, సువర్ణాపురం, నేలకొండపల్లి మండలం కోమట్లగూడెం, బుద్దారం, కొత్తకొత్తూరు, పెనుబల్లి మండలం గౌరారం, కుప్పెనకుంట్ల మండాలపాడు, రఘునాథపాలెం మండలం మల్లేపల్లి, దొనబండ, పడమటి తండా, సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో 12వ డివిజన్, 3 వ డివిజన్. సత్తుపల్లి మండలం తాళ్లమడ, సింగరేణి మండలం గంగారాంతండా, చిన్న మండంపల్లి, రావోజితండా, తల్లాడ మండలం రంగంబంజర, కొత్త వెంకటగిరి, తిరుమలాయపాలెం మండలం మేకలతండా, అజ్మీరతండా, సోలీపురం, వేంసూరు మండలం జెవిఎల్‌పురం, ఎర్రగుంట, వైరా మండలం వల్లాపురం, లక్ష్మీపురం, వైరా మున్సిపాలిటీ 3వ వార్డు, ఎర్రుపాలెం మండలం కాచవరం, రాజులదేవరప్పాడు, మధ్యాహ్నం షెడ్యూల్ లో 2.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బోనకల్ మండలం రాపల్లె, పెద్దబీరవల్లి, చింతకాని మండలం బొప్పారం, అనంతరసాగర్, ఏన్కూరు మండలం భగవన్ నాయక్‌తండా, మూలపోచారం, కల్లూరు మండలం నారాయణపురం, వైఎన్‌పురం, తాళ్లూరు, కామేపల్లి మండలం జాస్తిపల్లి, కెప్టెన్ బంజర, ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి, కస్నాతండా, కొణిజర్ల మండలం మేకలతండా, పెద్దమునగాల, కూసుమంచి మండలం కేశవాపురం, రాజపేట బజార్, చౌటపల్లి, మధిర మండలం రొంపిమల్ల, దేశినేనిపాలెం, ఖాజీపురం, మధిర మున్సిపాలిటీ 16వ వార్డు, ముదిగొండ మండలం పమ్మి, న్యూలక్ష్మాపురం, నేలకొండపల్లి మండలం అమ్మగూడెం, కట్టుకాచారం, పెనుబల్లి మండలం యాదాలబంజర, పాతకుప్పెనకుంట్ల, చొడవరం (కె.డబ్ల్యు), రఘునాథపాలెం మండలం జికెబంజర, కొర్లబోడుతండా, దారేడు, సత్తుపల్లి మున్సిపాలిటీ 14 వార్డు, 4వ వార్డు, సత్తుపల్లి మండలం రేగళ్లపాడు, సింగరేణి మండలం గేటుకారేపల్లి, సీతారాంపురం, సూర్యాతండా, తల్లాడ మండలం మల్సూరుతండా, బాలపేట, తిరుమలాయపాలెం మండలం చంద్రుతండా, తిప్పారెడ్డిగూడెం, రాజారం, వేంసూరు మండలం కేజిమల్లేల, శంబుని గూడెం, వైరా మండలం ఖానాపురం, ముసలమడుగు, వైరా మున్సిపాలిటీ 4వ వార్డు, ఎర్రుపాలెం మండలం బంజర, ములుగుమాడు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉదయం 3వ డివిజన్ బల్లేపల్లి ఎస్సీ కాలనీ, బల్లేపల్లి బీసి కాలనీ, 7వ డివిజన్ టేకులపల్లి టుబిహెచ్‌కె, ఓల్డ్‌ఖానాపురం, టేకులపల్లి, శ్రీలక్ష్మీనగర్, 8వ డివిజన్ బాలపేట, టుబిహెచ్‌కె, వైఎస్ఆర్‌కాలనీ, గోపాలపురం, ఎల్‌బినగర్. 1వ డివిజన్ కైకొండాయిగూడెం, టిఎన్‌జిఒస్ కాలనీ, మధ్యాహ్నం 3 డివిజన్ బల్లేపల్లి ఎస్సీకాలనీ, బల్లేపల్లి బీసి కాలనీ, 7 వ డివిజన్ టేకులపల్లి టుబిహెచ్‌కె, ఓల్డ్‌ఖానాపురం, టేకులపల్లి, శ్రీలక్ష్మీనగర్, 8వ డివిజన్ బాలపేట, టుబిహెచ్‌కె, వైఎస్ఆర్‌కాలనీ, గోపాలపురం, ఎల్‌బినగర్, 1వ డివిజన్ కైకొండాయిగూడెం ప్రాంతాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది: ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



*వైరా,డిసెంబర్28,ప్రభాతవార్త:*

వైరా మండలం కొస్టాల గ్రామంలో ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీ పథకాల దరఖాస్తు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసేవిధంగా ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. ఎన్నో ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆనాడు సోనియాగాంధి దయ వలన కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీపథకాలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో దరఖాస్తులు స్వీకరించి పేదలకు సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ, ఏసిపి రెహమాన్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*కామేపల్లి, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ 139వ,ఆవిర్భావ దినోత్సవాన్ని కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాసురోడ్డులో మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డివిగ్రహ సెంటర్‌లో గురువారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి జెండాను లాంఛనంగాఆవిష్కరించి వేడుకల విశిష్టతను పార్టీ శ్రేణులకు వివరించారు.భారీ కేకును మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,జిల్లాకాంగ్రెస్





నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్‌లతో కలిసి కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ వేడుకలలో మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,జిల్లా నాయకులు షేక్ ఫత్తే అహ్మద్,సొసైటి డైరెక్టర్ గుజ్జర్లపూడి



రాంబాబు,బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా లాలునాయక్, జక్కంపూడి వెంకటేశ్వర్లు,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దేవుండ్ల రామకృష్ణ,మాజీ ఎంపిపిలు మాలోత్ సరిరాంనాయక్,జర్పుల లక్ష్మణ్‌నాయక్,ఇల్లందు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు,యువజన కాంగ్రెస్ నాయకులు



నల్లమోతు వెంకట నర్సయ్య,ఆలోత్ ఎ ా ఎ ా న ్ , వ ా ల ో త ్ ప్రేమ్‌కుమార్,లక్ష్మినారాయణ,ఇమ్మడి రామనాథం, ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


# ఐఎన్‌టీయూసీ అద్బుత విజయం: పాయం

## -ఆరు నెలల్లో హామీలు అమలు

## - ఏరియా కార్మికులకు కృతజ్ఞతలు

*మణుగూరు, ప్రభాతవార్త, :*

మణుగూరు ఏరియాలో ఐఎన్‌టీయూసీ విజయం అద్భుతమని, సింగరేణి సంస్థ భవిష్యత్, కార్మికుల హాక్కులను కాపాడుతామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేకంగా



ఏరియాలో ఐఎన్‌టీయూసీని గెలిపించిన కార్మిక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానంగా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం రీజియనన్‌లోని అన్ని ఏరియాల్లో అద్భుతగా గెలిచిందని అన్నారు. ఆరు నెలల్లో ఇచ్చిన హామీలు అమలుకు కృషి చేస్తామని అన్నారు. ఇతర ప్రాంతాల యువ కార్మికులకు, కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం ట్రాన్స్‌పర్లు అయ్యేలా చూస్తామని అన్నారు. మణుగూరు ఏరియాలో ఐఎన్‌టీయూసీని ప్రాతినిధ్య సంఘంగా ఎన్నుకున్నందుకు సంతోషంగా ఉందని ఏరియా కార్మికులకు ఖమ్మ డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానంగా బీఆర్ఎస్ ప్రభుత్వం, టీబీజీకేఎస్ కలిసి కంపెనీ, కార్మికుల సోమ్ము కోట్లు కొల్లగోట్టారని అన్నారు. యువ కార్మికులతో మంచి నాయకత్వంను తయారు చేసి భవిష్యత్తుల్లో కార్మికుల సంక్షేమం, హక్కులను తూచా తప్పకుండా కాపాడుతామని అన్నారు. మ్యానిఫెస్టోకు కార్మికవర్గం ఆకర్షితులయ్యారని, ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఏరియాలో ఐఎన్‌టీయూసీకి ఊహించని విజయం అందించిన కార్మికులకు, యూనియన్ గెలుపు కోసం కఠోరంగా శ్రమించిన పార్టీ నాయకులకు, యూనియన్ శ్రేణులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తొలుత ఎమ్మెల్యే పాయం మణుగూరు ఏరియాలోపర్యటించి అన్ని మైన్స్, డిపార్టుమెంట్‌ల్లో పనిచేసే కార్మికులను కలిసి ఐఎన్‌టీయూసీ గెలుపు కోసం కృషి చేసిన కార్మిక వర్గానికి, యూనియన్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## ప్రశాంతంగా ప్రజా పాలన గ్రామసభలు



*కామేపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు గురువారం ప్రారంభమయ్యాయి.తొలి రోజు టేకులతండా, జోగ్గూడెం,గరిడేపల్లి,లాల్యా తండ గ్రామాల్లో సభలను నిర్వహించారు.ఈ సందర్భంగా తాహశీల్దార్ చల్లూరి సుధాకర్, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ జి.రవిబాబు మాట్లాడుతూ జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని ప్రతి లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సర్పంచ్‌లు బి.అచ్చమ్మ, జర్పుల భగవాన్, ధారావత్ రాంజీ నాయక్,మాలోత్ రాంచందర్, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, గుగులోత్ గబ్రునాయక్, ఏవో బి.తారాదేవి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.లలితమ్మ, డిటి శంకర్, ఆర్ఐ సక్రు,ఏపిఎం కట్టా సురేందర్‌బాబు,పంచాయతీ కార్యదర్శులు సురేష్,డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.కాగా టేకులతండాలో 179,గరిడేపల్లి పంచాయతీలో 337 మొత్తం 516 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తహశీల్దార్ సుధాకర్ తెలిపారు.

## ప్రజా మన్ననలు పొందిన కాంగ్రెస్ పార్టీ

## -మణుగూరు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పినపాక ఎమ్మెల్యే పాయం



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 28 :*

ప్రజలకు ఎన్నోఏళ్లుగా సేవలు అందిస్తూ ప్రజా సేవలు అందిస్తూ ప్రజా అభివృద్ధిని, శాంతిని ప్రోత్సహిస్తూ మన్ననలు పోందిన పార్టీ కాంగ్రెస్ అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో పాటు పీకే-1 ఇంక్లైన్ సుంటర్, శివలింగాపురం, బాపనకుంట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రతి నిత్యం ప్రజల కోసం, దేశ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అన్ని రకాలుగా మేలు జరుగుతుందని, ఎన్నో రకాలుగా అభివృద్ధిని చేసిందన్నారు. తొలుత ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు, నాయకులకు, కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బలోపేతానికి కృషిచేస్తా

*మరిపెడ,డిసెంబర్28,ప్రభాతవార్త*

మండలంలోని ఎలక్ట్రిషియన్ యూనియన్ బలోపేతానికి కృషిచేస్తానని, సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులోఉంటానని మరిపెడ మండల ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ యూనియన్ నూతన అధ్యక్షుడు బయ్య రవి అన్నారు. గురువారం మండల ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బయ్యరవి, ఉపాధ్యక్షునిగా శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు శంకర్, జాయింట్‌సెక్రటరీగా ఉల్లోజు సుధాకర్, కోశాధికారిగా భాషిపంగు నాగరాజు, రైటర్ ఆంగోతు రవికుమార్, ఆర్గనైజర్ సెక్రటరీగా బల్ల సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## పాల్గొన్న పొదెం వీరయ్య

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భద్రాచలం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు భద్రాచలం మాజీ శాసనసభ్యుడు పొదెం వీరయ్య హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉద్దేశిస్తూ వీరయ్య మాట్లాడుతూ .. 1885లో దేశం నలుమూలల నుండి 72 మంది ప్రతినిధులు బొంబాయిలో సమావేశమైనప్పుడు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ స్థాపించబడిందని, ప్రముఖ ప్రతినిధులతో దాదాభాయ్ నౌరోజీ, సురేంద్రనాథ్‌బెనర్జీ, బద్రుద్దీన్‌త్యాబ్జీ, ఫిరోజ్‌షామెహతా, డబ్ల్యూసీ బొన్నర్జీ, రామస్వామి, సుబ్రహ్మణ్య ముదలియార్‌లు ఉన్నారని, అదేవిదంగా రొమేష్ చుందర్ దత్ ఇండియన్ నేషన్ కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పేద ప్రజలకు



ఉపయోగకరమైన పథకాలను ప్రవేశపెట్టి ఎనలేని సేవలు పేద ప్రజలకు అందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఆనాటి నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం నిత్యం శ్రమిస్తూనే ఉందని, దేశ ప్రజల బాగు కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ లాంటి నేతలు అమరులు అయ్యారని, ఇలాంటి కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ప్రధాని అయ్యే అవకాశం రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీకు వచ్చినప్పటికి పార్టీలోని సీనియార్టీకి ప్రాధాన్యత ఇచ్చి మన్మోహన్‌సింగ్‌ని ప్రధానమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని, నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా వదులుకోదని, వారికి సంస్థ స్థానాన్ని కల్పిస్తుందని అన్నారు. ఈ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు బలుసు నాగ సతీష్, కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, దొడ్డిపట్ల సత్యలింగం, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గం అధ్యక్షుడు సరెళ్ల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎడారి ప్రదీప్, పట్టణ ఓబీసీ అధ్యక్షుడు సూరంపూడి రాంప్రసాద్, ఎం.డీ.జిందా, దొడ్డిపట్ల కోటేష్, ధనకొండ ప్రసన్న, బసవరాజు, కుందనవరపు శ్యామ్, కాపుల శ్రీను, తోకల ప్రసాద్, కొత్త శ్రీను, వరుణ్, మహిళా కాంగ్రెస్ నాయకులు, పందాల సరిత, ఎస్కే వసీమా, రూపాదేవి, పాల్గొన్నారు.

## గ్రామసభను పరిశీలించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొదెం వీరయ్య

భద్రాచలం, ప్రభాతవార్త ::




తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభను టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మరియు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య సందర్శించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్యకు స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు. వీరయ్య వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సరెళ్ళ వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బలుసు నాగసతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డీ.జిందా, దొడ్డిపట్ల కోటేష్, ధనకొండ ప్రసన్న, టీటీడీ నాయకులు ఎం.డీ.అజీమ్ పాల్గొన్నారు.

## అభయహస్తం ద్వారా ధరఖాస్తుల స్వీకరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం పథకం ద్వారా పేద ప్రజలకు అందించే పథకాలపై గురువారం ధరఖాస్తులను స్వీకరించింది. దుమ్ముగూడెం మండల పరిధిలోని భట్టిగూడెం, పాతమారేడుబాక, గంగోలు, అచ్యుతాపురం, దబ్బనూతుల, సుబ్బారావుపేట ఆరు గ్రామపంచాయతీలలో ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించి అధికారులు ప్రజల వద్ద నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఆరు గ్రామపంచాయతీలలో 888 ధరఖాస్తులు స్వీకరించారు. ఈ గ్రామసభల్లో దుమ్ముగూడెం మండలంలోని ఆరు గ్రూప్‌ల టీం లీడర్‌లు, తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, ఏవో నవీన్‌కుమార్, ఏఈ రాము, ఎంఈవో సున్నం సమ్మయ్య, పీఆర్‌ఏఈ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తులను స్వీకరించాలి

### -ఆర్డీఓ మంగీలాల్

చర్ల ప్రభాతవార్త:

ప్రజా పాలన కేంద్రాలకు వచ్చిన ప్రతి దరఖాస్తులను స్వీకరించాలని ఆర్‌డిఓ మంగీలాల్ అన్నారు. గురువారం చర్ల మండలంలోని దేవరపల్లి తెగడ చిన్న మెడిసిలేరు కొయ్యూరు గ్రామపంచాయతీలలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలను ఆయన పరశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి దరఖాస్తుదారుడికి వెంటనే రసీదు ఇవ్వాలని అన్నారు. ఆర్డిఓ వెంట తహసిల్దార్ అనంత రామకృష్ణ, ఆర్‌ఐలు వెంకటేశ్వరరావు, వరలక్ష్మి ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

### -ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించి స్వాతంత్ర్యం అనంతరం భారత దేశ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతిని సాధించిందని దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. 1985 డిశంబర్ 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని, అఖిల భారత కాంగ్రెస్ ఆవిర్భావం జరిగిన డిశంబర్ 28 దేశ చరిత్రలోనే సువర్ణఅక్షరాలతో లిఖించబడిందని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్ల ప్రజా పాలన వచ్చిందని, ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని, తెలంగాణ ప్రజల కష్టాలు, కన్నీళ్ళు తీర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శిరపు అప్పలరెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, దర్శి సాంబశివరావు, అన్నె నారాయణమూర్తి, తోటమళ్ళ సుధాకర్, తెల్లం హరికృష్ణ, కనుబుద్ధి దేవా, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోడి చంటి, డింగి సందీప్‌రెడ్డి, లంకా రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సింగ సముద్రంలో పూరిళ్లు దగ్దం

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండలంలోని సింగ సముద్రం గ్రామానికి చెందిన ఇర్ప గణేష్‌కు చెందిన పూరిళ్లు గురువారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధం అయ్యింది. ఇతని చిన్నతనంలోనే తల్లిదండ్రుల చనిపోవడంతో నానమ్మ దగ్గర జీవనం సాగిస్తున్నాడు. తనకు ఉన్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేయగా వచ్చిన నగదును ఇంట్లోనే దాచుకున్నడు. ఈ క్రమంలో ప్రమాదం జరగడంతో డబ్బుతో పాటు బట్టలు వంట సామాగ్రితో సహా సర్వం కోల్పోయాడు. ఇంట్లో ఎవరూలేని సమయంలో ప్రమాధం జరగడంతో కట్టుబట్టలే మిగిలాయని వాపోయాడు.

## అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




అమరవీరుల స్ఫూర్తితో కార్యకర్తలు ఉద్యమాలు చేపట్టాలని సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కారం పుల్లయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ చెరుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కణితి రాజులు, సుబ్బయ్య 14వ వర్ధంతి సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ .. 2009లో సీపీయం పార్టీ మాజీ సర్పంచ్ కణితి రాజులు కొమ్మనపల్లి గ్రామపెద్ద కణితి సుబ్బయ్యలను ఆనాడు మావోయిస్టులు హత్య చేశారని, పేద ప్రజల కోసం సీపీయం పార్టీ ద్వారా పోరాటాలు నిర్వహించిన గొప్ప నాయకులు కణితి రాజు సుబ్బయ్య అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఇద్దర నాయకుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, సరియం ప్రసాద్, రేసు వీరస్వామి, బోనబోయిన ధర్మరాజు, రేసు కాంతమ్మ, రామారావు, రేసు తిరుపతిరావు, రేసు ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పుసాక పంచాయతీలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

నాడు దేశానికి స్వాతంత్ర్యం, నేడు తెలంగాణ రాష్ట్ర సాఫల్యంలో కీలక భూమి పోషించిన కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని తమ భుజాలపై బాధ్యతగా మోస్తూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకి కృషి చేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకి కాంగ్రెస్ పాఈర్ట 139వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం బూర్గంపహాడ్ మండలం ఉప్పుసాక పంచాయతీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు, తాటి గోవిందా, సీనియర్ నాయకులు వర్సా లక్ష్మయ్య, మండకం చంద్రం, సపకం నాగేశ్వరరావు, యడమ రామారావు, తాఇ దానియెలు, కందుల రాంబాబు, కోర్సా వెంకట్, రమేష్, నాగేశ్వరరావు, ప్రసాద్, సీతారామ్, రాంబాబు, చంటీ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 'సం' గీతంలో కలకోట సన్నీ

**బోనకల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

కాదేది సంగీతానికి అనర్హము అంటూ మృదంగం, డోలక్, దప్పు, క్యాషియో లాంటి సంగీత పరికరాలతో సహవాసం చేస్తూ మరో ఏకలవ్యునిలా సంగీతం సాగరంలో అపార ప్రతిభను కనబరుస్తున్నాడు యంగల అశిక్ అజయ్ కుమార్ (అలియాస్ సన్నీ), బోనకల్ మండలంలోని కలకోట గ్రామానికి చెందిన యంగల సన్నీ చిన్న నాటినుండే సంగీతం పట్ల మక్కువ చూపుతూ సరిగమల జడివానలో





శృతులు పలికించే సంగీత ఝురి, వంపుసొంపుల నాదాల అల్లికల మీద మృదంగ వాయిద్య విన్యాసమే కాదు, కంఠ స్వరంతో క్రైస్తవ పాటలు పాడుతూ గమకాలు అవలీలగా అధిరోహిస్తూ శబ్ద తరంగాలను సునాయసంగా పరికరముల మీద వాయిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఆధ్యాతినమక మీటింగులకే కాదు, రాజకీయ సభల్లో తన ప్రతిభను కనబరుస్తూ, కళాకారుల బృందాలతో సహితం చిర్ర చిటికెన వ్రేలును పూని నాద విన్యాసంలో మునిగి చిందులేస్తుంది. అంతేకాదు సినీ ఇండస్ట్రీలో కూడా షోలలో పాల్గొంటూ అసిస్టెంట్ కెమెరా మ్యాన్‌గా పని చేస్తున్నాడు. అతని ప్రతిభను గుర్తించి తల్లిదండ్రులు చిన్న నాటినుంచి ప్రోత్సహిస్తున్నారు. తమ్ముడు కౌశిక్ విజయ్ కుమార్ కూడా సంగీత పరికరాలు ప్లే చేయడం కొసమెరుపు. పాస్టర్ దినకరన్ మ్యూజిక్‌ను ప్రేరణగా తీసుకుని ముందుకు వెళ్లుతున్నారు. ఇతను కలకోట సర్పంచ్ యంగల దయామణి, అమరయ్యల జేష్ఠ కుమారుడు, తల్లి తండ్రి ఉన్నత విద్యావంతులు కావడం విధితమే.



# గోవిందాపురం(ఏ) గ్రామంలో ప్రజాపాలన

**బోనకల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా ప్రారంభించిన ఆరు గ్యారంటీ పథకాల అమలు కార్యక్రమంలో భాగంగా గురువారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. మధిర నియోజకవర్గ బోనకల్ మండలం గోవిందాపురం (ఏ) గ్రామంలో గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమం విజయవంతంగా నడిచింది. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని బోనకల్ మండల జడ్పిటిసి సుధీర్‌బాబు, బయ్యారపు



ఆశోక్, మధిర సిఐ వసంత కుమార్, బోనకల్ ఎస్ఐ సాయికుమార్‌లు పర్యవేక్షించారు. అర్హులైన ప్రతిఒక్కరూ ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని దరఖాస్తు ఫారాలు అందించవలసిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, వార్డు సభ్యులు సుక్కయ్య, మోటమర్రి సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కావూరి శంకర్‌రావు, బాగం పాపారావు, రాజారావు, కావూరి జనార్ధన్‌రావు, కావూరి మధుసూదన్‌రావు, మాజీ సర్పంచ్ మేడిపల్లి కోటేశ్వరరావు, గోవిందాపురం సెక్రటరీ హిమబిందు, బోనకల్ మండల సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది, దారా సురేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్**

**భద్రాచలం ప్రభాతవార్త:**

ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. గురువారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంను భద్రాచలం గ్రామంలోని పంచాయతీలో జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి 6 గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామపంచాతీ ప్రతి వార్డులలో ప్రజాపాలన సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు ఉచితంగా ప్రజలకు ఇస్తున్నామని, రూ.1 కూడా చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు. దరఖాస్తులు జిరాక్స్ తియేటర్‌కు నామమాత్రపు ధర తీసుకోవాలని చెప్పారు. ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలతో పాటు పోలీస్ కేసు నమోదు సెంటర్ మూసివేస్తామని అన్నారు. దరఖాస్తుల పూర్తి చేయుటకు అన్ని కేంద్రాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినట్లు అన్నారు. ప్రజలు దళారులను నమ్మొద్దని, ఎవరైనా ప్రజలను తప్పుదోవ పట్టిస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తామని, సలహాలు, సూచనల కొరకు ప్రజాపాలన కేంద్రాల అధికారులను ప్రజలు సంప్రదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో అనిల్ కుమార్, డిఆర్‌డిఏసిసి సీతారాములు, ఆర్ఐ నరసింహారావు, అంగన్వాడీ టీచర్లు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## 31న మంత్రివర్యులు భట్టి స్వామి వారి దర్శనం

**ఎర్రుపాలెం,డిసెంబర్ 28, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క శనివారం ఉదయం 10గంటలకు ఎర్రుపాలెం మండలం జమలాపురం వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొని పూజ కార్యక్రమంలో పాల్గొనన్నుట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మామునూరు పేట చెరువు దగ్గర ఎర్రుపాలెం మండలం ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమావేశం జరుగును. అనంతరం మండల కాంగ్రెస్, టీడీపీ, వైఎస్ఆర్ టీపీ, సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సొసైటీ చైర్మన్ వైస్ చైర్మన్‌లు వివిధ అనుబంధ సంఘ నాయకులు బూత్ ఏజెంట్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్జిలు, యూత్ కాంగ్రెస్ నాయకులు , మహిళా కాంగ్రెస్ నాయకులు సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఎర్రుపాలెం,డిసెంబర్ 28, ప్రభాతవార్త :**

ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 139వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడు9కలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 139వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారు నర్సింహారావు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి పలువురు మాట్లాడుతూ.... పార్టీ భావజాలాన్ని, విశిష్టతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సన్మాన కార్యక్రమం

**చర్ల ప్రభాతవార్త:**

విశ్రాంతి ఉద్యోగుల సంఘం దినోత్సవం సందర్భంగా గురువారం చర్లలో ఉన్న విశ్రాంతి ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్‌రావుని శాలువాతో సన్మానించారు. విశ్రాంత పెన్షన్ దారులు దనికొండ అనసూయని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, పోలిన లంకరాజు్, కాపుల కృష్ణార్జున రావు, ఇరస వడ్ల రాము, దొడ్డి సూరిబాబు, కాకి అనిల్, దొడ్డి తాతారావు, పోలిన రామచంద్రరావు, చింతా నాగబాబు, అలవాల మహేష్ నాయుడు, కొంబత్తిని రాము తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం

**చర్ల ప్రభాతవార్త:**

గురువారం భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చర్ల మండల పర్యటనలో భాగంగా చర్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లంక వెంకట్ బుధవారం అనారోగ్యతో మరణించిన విషయం తెలుసుకుని సత్యనారాయణపురం గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చర్ల సీనియర్ జర్నలిస్టు దొడ్డ ప్రభుదాస్ భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకుని గురువారం వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చర్ల గ్రామపంచాయతీ కార్మికుడు తిప్పనపల్లి లక్ష్మణ్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షులు సోయం రాజారావు, ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, అధికార ప్రతినిధి ఇరస వడ్ల రాము, బిసి సెల్



అధ్యక్షులు దొడ్డి సూరిబాబు, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, పార్టీ సీనియర్ నాయకులు అలవాల మహేష్ నాయుడు, బాలు, కుక్కడపు సాయి సృజన్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి పంజా రాజు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాపాలన షురూ

### -ఆరు గ్యారెంటీలకు దరఖాస్తుల స్వీకరణ

ములకలపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలో గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. ముత్యాలంపాడు, రామచంద్రాపురం, వీకే.రామవరం పంచాయతీల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో ముత్యాలంపాడులో 105, గుట్టగూడెంలో 284, రామచంద్రాపురంలో 264, వీకే.రామవరంలో 237 మొత్తం 890 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రజాపాలన గ్రామసభల్లో తహశీల్దార్ పుల్లారావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏవో కరుణామయి, ఎంపీవో లక్ష్మయ్యలు ఇన్‌చార్జ్‌లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాల్లో ఇరిగేషన్ ఏఈ గఫూర్, ఏపీఎం రవీందర్, ఆర్ఐలు తారాచంద్, వెంకటేశ్వర్లు,ఏపీవో హుస్సేన్, సర్పంచ్‌లు కుంజా నాగమణి, సున్నం సుధాకర్, కుంజా భాస్కర్, ఎంపీటీసీలు కొర్రిభద్రం, మడకం విజయ, పొడియం వెంకటేశ్వర్లు, టేబుల్ ఇన్‌చార్జ్‌లు, టీంసభ్యులుగా వ్యవహరించారు.

## కామారెడ్డి ఎమ్మెల్యేను కలిసిన కేవీ రంగాకిరణ్

కొత్తగూడెం, డిసెంబర్ 28 - ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో సంచలన విజయం సాధించిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డిని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్ రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఆయన్ని కలుసుకొని శాసనసభ్యులుగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డిని ఓడించి సంచలన విజయం నమోదు చేయడం, దేశ చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతాపార్టీ అభివృద్ధికి, కార్యకర్తల్లో నాయకుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారని, వారికి జిల్లా తరపున శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

కొత్తగూడెం, డిసెంబర్ 28 - ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం వేడుకలను జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి పట్టం కట్టారని, కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల కష్టాలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జానకీ, దివ్య, శ్రీలక్ష్మీ, విజయ, సుశీల, సావిత్రి, భాగ్య, వినోదిని, భాగ్యమ్మ, శారద, సుమ, భాను, సత్యమ్మ, షబానా, సిమ్రాన్, ఆదిలక్ష్మీ, లక్ష్మీ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో ప్రారంభమైన గ్రామసభలు

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 28 - ప్రభాతవార్త:



మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారి సమక్షంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో టీం లీడర్, ఎంపీడీవోలు పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ, హెచ్ఎం, పోలీస్‌శాఖ, ఏపీవో, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఆర్డీవో శిరీష శ్రీనగర్‌కాలనీ పంచాయతీలో జరుగుతున్న గ్రామసభను సందర్శించి పరిశీలించారు. అభయహస్తం పథకంలోని ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 5 గ్యారెంటీల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. టీములకు పలు సూచనలు చేశారు.

## శ్రీనగర్ పంచాయతీలో గ్రామసభ

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 28 - ప్రభాతవార్త:



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీలో గురువారం గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ కేఆర్‌కేవీ ప్రసాద్ పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఆర్ఐ రాంబాబు, విద్యుదయత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

పాల్వంచ, డిసెంబర్ 28 - ప్రభాతవార్త:




భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఏర్పడి 138 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూకల రంగారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు పొడెం వీరయ్యను సన్మానించారు. నాగా సీతారాములు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అయితా గంగాధర్, ఎస్ఏ జలీల్, ముత్తయ్య, బాలినేని కోమరాజు, విజయ్, భట్టు మురళి, బద్ది కిషోర్, రాంబాబు, కట్టా సోమయ్య, లక్ష్మీరెడ్డిలు పాల్గొన్నారు.

## భారత ఖ్యాతిని అంతర్జాతీయంగా ఇనుమడింపజేసిన పార్టీ కాంగ్రెస్

పాల్వంచ, డిసెంబర్ 28 - ప్రభాతవార్త:

భారతదేశ ఖ్యాతిని అంతర్జాతీయంగా ఇనుమడింప చేసింది కాంగ్రెస్ పార్టీ అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ 139 ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేఎస్‌పీ రోడ్‌లోని సబ్ స్టేషన్ ఎదుట, రాజీవ్ కూరగాయల మార్కెట్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగురవేశారు. మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, జలీల్, కొండం వెంకన్న, బద్ది కిషోర్, బాలినేని నాగేశ్వరరావు, భట్టు మురళి, మాలోత్ కోటి నాయక్, గిరిప్రసాద్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, ఆవుల మధు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తుల స్వీకరణ

చుంచుపల్లి, డిసెంబర్ 28 - ప్రభాతవార్త:




ఆరు గ్యారెంటీల అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో చుంచుపల్లి మండలం వెంకటేశ్వర కాలనీ నాలుగో వార్డు క్యాంపులో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను అర్హతలగల ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్యాంపు వద్దకు వచ్చిన కాలనీ వాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదావత్ శాంతి, సర్పంచ్ తేజావత్ రతన్, వార్డు మెంబర్ నాగుల్ మీరా, ఎంపీడీవో మంగమ్మ, సీఐ అబ్బీరా పెద్దన్న కుమార్, ఎస్సై ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## కార్మికుల ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తాం: ఐఎన్‌టీయూసీ

కొత్తగూడెం, డిసెంబర్ 28 - ప్రభాతవార్త:




సింగరేణి కార్మికుల ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తామని ఐఎన్‌టీయూసీ నాయకులు అన్నారు. సింగరేణి ఆరు ఏరియాల్లో గెలుపు పట్ల కార్మికులకు జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్‌లు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆరు ఏరియాల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్‌టీయూసీ యూనియన్‌ని ఆదరించి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తొలిసారిగా కొత్తగూడెం, ఇల్లెందు ఏరియాల్లో సింగరేణి కారఖ్మికులు, ఐఎన్‌టీయూసీకి విజయాన్ని అందించారని అన్నారు. కొత్తగూడెం ఏరియా, కార్పోరేట్, ఇల్లెందు, మణుగూరు, రామగుండం3, భూపాలపల్లిలో ఐఎన్‌టీయూసీని గెలిపించారని, కార్మికుల ఆలోచనా విధానానికి కట్టుబడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు, అశోక్, రమణారెడ్డి, విశ్వేశ్వరరావు, భిక్షపతి, శ్యాం, ఐలయ్య, రాజేశ్వరరావు, రాంమూర్తి, దేవేందర్, ప్రసాద్, రాజమల్లు, రామారావు, శంకర్, సమ్మయ్య, బాలకృష్ణలు పాల్గొన్నారు.

## సింగరేణి ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ విజయం చారిత్రాత్మకం: కొత్వాల

పాల్వంచ, డిసెంబర్ 28 - ప్రభాతవార్త:

సింగరేణిలో బుధవారం జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్‌టీయూసీ ఘన విజయం సాధించడం చారిత్రాత్మకం అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం అర్ధరాత్రి కొత్తగూడెం సింగరేణి హెడ్డాఫీస్ వద్ద ఐఎన్‌టీయూసీ విజయోత్సవ సభ జరిగింది. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ఆయన ప్రచారం చేసి జిల్లాలోని కార్పోరేట్, ఇల్లెందు, మణుగూరు, ఏరియాల్లో ఐఎన్‌టీయూసీ ఘన విజయం సాధించిందని , ఈ విజయం ఆయనకే అంకితం అని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు.



# కల్వర్టు ధ్వంసం చేసినా పట్టించుకోరా.?

- నా వ్యాపారం నా ఇష్టం అంటున్న బడాబాబు
- ఆర్అండ్బీ అధికారుల అనుమతితో కల్వర్టు కూల్చినట్లు ప్రచారం
- మా నాయకుడు అంతా చూసుకుంటామంటున్న బడాబాబు



చుంచుపల్లి, డిసెంబర్ 28 - (ప్రభాతవార్త): తన వ్యాపారం కోసం ప్రభుత్వ ఆస్తి అయిన కల్వర్టు కూల్చేసిన బడాబాబుకు లబ్ది చేకూరేలా విద్యానగర్ పంచాయతీ, చుంచుపల్లి మండల అధికారులు అనుసరిస్తున్న తీరు చూస్తుంటే ఆర్అండ్బీ అధికారుల అనుమతితో పాటుగా స్థానిక నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని, ఆ వ్యాపారి చేసుకుంటున్న ప్రచారం నిజమేనా అన్న అనుమానం రాకమానదు. వ్యాపార సముదాయానికి అడ్డుగా ఉందనే నెపంతో కల్వర్టు కూల్చేస్తే పత్రికల్లో వార్తలు వచ్చే వరకు పంచాయతీ అధికారులు కనీసం ఆ వ్యాపార సముదాయం వైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఉన్న కారణం ఏమిటనే ప్రశ్న తలెత్తుతోంది. విలేఖరుల ముందు ఏదో నామ మాత్రంగా ఆ బహుళ అంతస్తు నిర్మాణ దారులపై ఆగ్రహం వ్యక్తం చేశారేమో అందుకే కల్వర్టు కూల్చివేసిన ప్రదేశంలో ఏదో నామ్కే వాస్తే అన్నట్లుగా సిమెంట్ ఇటుకలతో తాత్కాలిక నిర్మాణం చేశారా అన్న అనుమానం వ్యక్తం అవుతుంది.




## జీవితంపై విరక్తితో వ్యక్తి బలవన్మరణం



చంద్రుగొండ, డిసెంబర్ 28 - (ప్రభాతవార్త): చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామానికి చెందిన బన్నె రాము (30) పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై మాచినేని రవి గురువారం చెప్పారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... దామరచర్ల గ్రామానికి చెందిన బన్నె రాముకి ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది. భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదాలతో మూడేళ్ల క్రితం భార్య వెళ్లిపోయింది. మృతుడు రాము తల్లిదండ్రుల వదనదనే ఉంటున్నాడు. ఒంటరి జీవితం భరించలేక మద్యానికి బానిసయ్యాడు. కుటుంబ సభ్యులతో రెండుమూడు సార్లు తాను చచ్చిపోతానని బెదిరించాడని కుటుంబ సభ్యులు చెప్పారు. గురువారం గ్రామం సమీపంలోని అటవీ ప్రాంతంలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మదనయంలో పురుగుమందు పోసుకొని తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆధారాలు కనిపించాయి. మృతుడి తల్లి కనకదుర్గ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు.

## ఉప మార్కెట్ యార్డును శాశ్వత మార్కెట్గా ప్రకటించాలి

- ఎమ్మెల్యే రాములు నాయక్కు వినతి

జూలూరుపాడు, డిసెంబర్ 28 - (ప్రభాతవార్త):



జూలూరుపాడు ఉప మార్కెట్ యార్డును ఏన్కూరు మార్కెట్ యార్డు నుంచి వేరుచేసి శాశ్వత వ్యవసాయ మార్కెట్గా ప్రకటించాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జాటోత్ కృష్ణ మాట్లాడుతూ... ఉప మార్కెట్ యార్డును శాశ్వత వ్యవసాయ మార్కెట్గా చేయాలని, కోట్ల రూపాయల సెస్ రూపంలో వస్తున్నప్పటికీ ఉప మార్కెట్లో రైతులకు ఎలాంటి వసతులు లేవని, వెంటనే వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, రాజశేఖర్, బచ్చల లక్ష్మయ్య పాల్గొన్నారు.

## మండలంలో ప్రజాపాలన గ్రామసభలు

చుంచుపల్లి, డిసెంబర్ 28 - (ప్రభాతవార్త): మండలంలో ప్రజాపాలన గ్రామసభలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ ఆదేశానుసారం ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు జరగబోయే గ్రామసభలను ప్రారంభించుకున్నట్లు చెప్పారు. ఎంపీవో గుంటి సత్యనారాయణ పాల్గొని సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. డీఎస్పీ రెహమాన్, సీఐ, ఎస్సై, సర్పంచ్ బదావత్ సుగుణ, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బాదావత్ శాంతి, ఆర్డీవో కొత్తగూడెం శిరీష, మండల ప్రత్యేక అధికారిణి సులోచన, తహసీల్దార్ కృష్ణ, మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, కార్యదర్శి భూమికలు పాల్గొని లబ్దిదారులకు వివరించారు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రజాపాలన ధరఖాస్తులు పంపిణీ

చుంచుపల్లి, డిసెంబర్ 28 - (ప్రభాతవార్త):



అభయహస్తం ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా బాబూక్యాంప్ పంచాయతీలో ప్రజాపాలన ధరఖాస్తుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు దుర్గరాశి వెంకన్న ప్రారంభించారు. పంచాయతీలో నివసిస్తున్న ప్రతీ కుటుంబానికి ప్రజా పాలన ధరఖాస్తు పంచాయతీ సిబ్బంది అందజేస్తారని పూర్తి చేసిన ధరఖాస్తులు శుక్రవారం జరగబోయే గ్రామ సభలో అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, దుర్గరాశి నరసయ్య, జొన్నలగడ్డ ప్రసాద్, రమేష్లు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

ములకలపల్లి, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):



ములకలపల్లిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ ఆధ్వర్యంలో 139వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటిచేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాండ్ర మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి ఎప్పటికీ రుణపడి ఉంటామని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తులు పంచాయతీ ప్రజలందరూ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురభి రాజేష్, అశ్వారావుపేట నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొడియం వెంకటకృష్ణ, మడకం నర్సింహారావు, కుంజా రాజేష్, నాయకులు పాలకుర్తి రత్నభూషణం, పామర్తి కృష్ణ, పాలకుర్తి సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు ధరఖాస్తుల వెల్లువ

చంద్రుగొండ, డిసెంబర్ 28 - (ప్రభాతవార్త):



మండలంలోని మూడు పంచాయతీల్లో తొలిరోజు ప్రజాపాలన ధరఖాస్తులు భారీగా అందాయి. మండలంలోని మూడు పంచాయతీల్లో గురువారం గ్రామసభలు ఏర్పాటు చేశారు. సీతాయిగూడెం, గానుగపాడు, గుర్రాయిగూడెం పంచాయతీల్లో నిర్వహించిన గ్రామసభలకు ఆయా పంచాయతీలకు చెందిన లబ్దిదారులు ఐదు గ్యారెంటీ పథకాలకు ధరఖాస్తులు చేసుకున్నారు. గానుగపాడు పంచాయతీకి సాయికృష్ణ, సీతాయిగూడెం పంచాయతీకి తహసీల్దార్ సాదియా సుల్తానా, గుర్రాయిగూడెంకు ఎంపీడీవో రేవతిలు ఇంచార్జిలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

చుంచుపల్లి, డిసెంబర్ 28 - (ప్రభాతవార్త): మండలంలోని విద్యానగర్కాలనీలో ఉన్న మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, ఆళ్ల మురళి, చిన్ని, సుందర్లాల్ కోరి, శివ, వెంకటరెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మణ్ అగర్వాల్, ముప్పారపు సోమిరెడ్డి, ఎండీ రజాక్, ప్రభాకర్, భాస్కర్, విజయేందర్, కనకరాజు, గోరేమియా, వెంకటేష్లు పాల్గొన్నారు.



# చైర్మెన్ పదవి సత్తుపల్లి వ్యాపారికా ?

**పామాయిల్ రైతుల్లో అప్పుడే అసమ్మతి**

**ఏకపక్ష నిర్ణయాలు సరికాదంటున్న సీనియర్లు**

**ఐఎఎస్‌లతోనే కొనసాగించాలని మరో ప్రతిపాదన**

**నామినేటెడ్ పోస్టుల వల్లే అవినీతి ఆరోపణలు**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఇందుకు ఎలాంటి ఆధారాలూ లేవుగానీ.,తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌కి కొత్త ఛైర్మెన్‌గా సత్తుపల్లి ప్రాంతానికి చెందిన ఓ ప్రముఖ వ్యాపారి పేరు తెరమీదకొచ్చింది. ఈ వార్త పామాయిల్ రైతుల్లో దావానలంలా వ్యాపిస్తున్నది. దీంతో సీనియర్ రైతులమధ్యన భిన్నాబిప్రాయాలు అదే సమయంలో మెజారిటీ వారిలో అసమ్మతి రాగాలు ఊపందుకున్నాయి. సదరు వ్యాపారి దశాబ్దాల కాలంగా ఓ ప్రఖ్యాత రాజకీయవేత్తకు ఆత్మబంధువు. వదంతులకు ఈ కారణమే ఊపిరిపోస్తున్నది. ఆలూ లేదు చూలూ లేదు ఈ వార్తలకు ఇంత ప్రాధాన్యత ఎందుకిస్తున్నారంటూ ప్రభాతవార్త కొందరు సీనియర్ల వద్ద వ్యాఖ్యానించగా, వారు అందుకు కొంత తీవ్రంగానే స్పందించారు. జరిగిపోయాక చేసేది ఏమున్నదని.,ఐనా ఈవిషయంలో ఏకపక్ష నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదంటూ నొసలు చిట్లించారు. ఏనాడూ నగటు కర్షకుడికోసం పాటుపడని వ్యక్తులకు ఏదో చేతిలోకి నేడు అవకాశం వచ్చిపడింది కదాని అందలం ఎక్కించడం (ఒకవేళ ఇది నిజమైతే) రాజకీయంగా ప్రతికూల వాతావరణానికి దారితీస్తుందని, ఇది ఆరోగ్యకరం కాదంటూ ఆ సీనియర్లు సున్నితంగానే హెచ్చరిస్తున్నారు. ఇందులో సామాజిక అంశాలుకూడా మేజర్‌రోల్ పోషిస్తాయని, అందువల్ల పైస్థాయిలో ఉన్నవారు విజ్ఞతతో, సంయమనంతో,అసమ్మదీయులకు మాత్రమే పెద్దపీట అనే అపప్రద లేకుండా జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు. కాంగ్రెస్‌లో ఏకపక్ష నిర్ణయాలకు తావుండదని, అవసరార్ధం పిటిషన్లు ఏ స్థాయికైనా వెళతాయంటూ ఇంకాస్త ముందుకు అడుగేసి మరీ వ్యాఖ్యానించడం కూడా చర్చనీయాంశం.

**ఐఎఎస్‌లనే కొనసాగించాలి :**

వాస్తవానికి 2014 వరకూ ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్ పోస్టుని ఐఎఎస్ అధికారులే నిర్వహించేవారు. వ్యవసాయ-ఉద్యానశాఖల ప్రధాన కార్యదర్శుల చేతుల్లోనే ఉండేది. ఇది సాంప్రదాయం కూడాను. ఎందుకంటే ఈ విభాగం రైతు ప్రయోజనాలో ముడిపడి ఉన్నందున, ఎక్కడా వాటికి ఆర్ధిక విఘాతం కలుగకుండా ఉండేందుకు తత్తిమా కార్పొరేషన్లన్నింటికీ నామినేట్ చేసేవారు తప్ప, నూనెగింజల సమాఖ్యను వదిలేసేవారు. అందుకు భిన్నంగా కెసిఆర్ సర్కార్ కంచర్ల రామకృష్ణారెడ్డిని తెచ్చి ఈపీఠం మీద కూర్చోబెట్టింది. అంతమాత్రాన ఈ పర్యవసానమేదో అనర్ధాలకు దారితీస్తుందని కాదుగానీ, ఆర్ధిక ఆరోపణలకు అవకాశమిస్తుందనేది ఆలోచన. బిఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయేదాకా రామకృష్ణారెడ్డే కొనసాగారు. ఓ ప్రైవేటు వ్యక్తి చేతిలో ఫెడరేషన్ మనుగడ బందీకారాదనే వాదన మాత్రం సహేతుకమే. ఇదే క్రమంలో ఈయనతో పాటు ఓఎస్‌డి ల నియామకం కూడా ఇబ్బడిముబ్బడిగా సాగిన తంతు అందరికీ తెలిసిందే. ఈ నేపధ్యం నేర్పిన నేర్పుతున్న పాఠాలు గుణపాఠాలు కావాలని, తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌కి బయటి వ్యక్తులను కాకుండా నిబద్ధత గల సీనియర్ ఐఎఎస్‌లతోనే పాలన కొనసాగించాలని రైతు ప్రముకులు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు ముఖ్యమంత్రికి-వ్యవసాయ మంత్రికి ఒక మెమొరాండం ఇవ్వబోతున్నారు.



# గ్యారెంటీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించాలి

**- దరఖాస్తుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**చుంచుపల్లి, డిసెంబర్ 28 – ప్రభాతవార్త:**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు పథకాలు ప్రతీ పేదవాడికి గ్యారెంటీగా అందించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు అన్నారు. మండలంలోని ఎన్‌కే నగర్ బదావత్ తండా పంచాయతీలో గురువారం జరిగిన ప్రజాపాలన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పేదల స్థితిగతులు మారతాయని అన్నారు. పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తావుండవోదని, ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించాలి అన్నారు. ఆరు రోజుల పాటు జరిగే గ్రామ, వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమకు కావాల్సిన పథకాన్ని ధరఖాస్తు రూపంలో అధికారులకు అందించాలని కోరారు. అభయ హస్తం ధరఖాస్తు చేరే విధంగా తగిన ప్రణాళిక రూపొం దించుకోవాలన్నారు. స్వీకరించిన ధరఖాస్తులపై త్వరితగతిన విచారణ పూర్తి చేసి పథకాలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో జెడ్పీ సీఈవో విద్యాలత, తహసీల్దార్ కృష్ణ, ఎంపీవో సత్యనారాయణ, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, వాసిరెడ్డి మురళి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ మనుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యం

**కొత్తగూడెం, డిసెంబర్ 28 – ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ పరిరక్షణ, మనరుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యంతో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పని చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా స్పష్టం చేశారు. గురువారం వీకే 5 మైన్‌లో జరిగిన పిట్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల పక్షాన ఉండి కార్మికులు, సంస్థ కోసం పోరాడే సంఘం ఏఐటీయూసీ మాత్రమే గని కార్మికులు గుర్తించారని అన్నారు. ప్రస్తుత, గత సర్కారు సంఘాలను బుద్ది చెప్పి సింగరరేణి, కార్మికుల మనుగడను కాపాడే సంఘానికి కార్మికులు పట్టం కట్టారని, వారి నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. నూతన భూగర్భ గనులు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. కారఇ్మక హక్కులను కాపాడతామని అన్నారు. ఓట్లు వేసి గెలిపించిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టికొండ మల్లికార్జున్‌రావు, బందెల నర్సయ్య, గట్టయ్య, సియాద్రి నాగేశ్వరరావు, ఉమాయున్, కత్తెర రాములు, భూక్యా రమేష్, సందెబోయిన శ్రీనివాస్, మురాజ్‌లు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన

**-అన్ని వర్గాల పేదలకు ప్రభుత్వ పథకాలు**

**మారుమూల గ్రామం బుగ్గను దత్తతుతీసున్న ఎమ్మెల్యే పాయం**

**-మణుగూరు మండలంలో ప్రజా పాలనను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 28 :**



ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన అని, ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అన్ని రకాలుగా న్యాయ జరుగుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలలోని కట్టుమల్లారం, బుగ్గ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజాపాలన అమలు ప్రారంభోత్సవ కార్య క్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. ప్రతి పథకాన్ని నిరుపేదలకు అందించే విధంగా ప్రజాపాలనను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలనలో భాగంగా గ్రామ సభల్లో 6 గ్యారంటీలు అమలుకు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. నిరుపేదల ఇంటి వద్దకే ప్రభుత్వ ఫలాలు అని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా అధికారులు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రజలు నచ్చే విధంగా ప్రజాపాలన కార్యక్రమం ధరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణ విషయంలో ఎవరైనా ప్రైవేట్ వ్యక్తులు, అధికారులు లంచాలు తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయనా అన్నారు. మండలంలోని మారుమూల గ్రామం బుగ్గ గ్రామ పంచాయతీని ఎమ్మెల్యే పాయం దత్తతుతీసుకుటున్నట్లు తెలిపారు. తొలుత ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజలు ఎమ్మెల్యే పాయంకు ఘన స్వాగతం పలికి ఆయా గ్రామాల్లో గ్రామ దేవతల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామసభలను పరిశీలించిన ఆర్‌డీవో మంగీలాల్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం గురువారం నుండి నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలను భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామపంచాయతీలను సందర్శించి పరిశీలించారు. గంగోలు,బట్టిగూడెం, దబ్బనూతుల గ్రామాల్లో ఆర్డీవో పర్యటించి ప్రజా పరిపాలన గ్రామసభలను పరిశీలించారు. ప్రజల వద్ద అధికారులు స్వీకరిస్తున్న ధరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మండల అధికారులకు తగు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో నవీన్‌కుమార్, ఏఈ రాజ్‌సుహాస్, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయుల వాయిస్ కోసం ఏర్పాటు చేయబడిందే కాంగ్రెస్

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**-ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు**



**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:** భారతీయుల కోసం భారతీయుల వాయిస్‌గా పనిచేయగల రాజకీయ వేదికను ఏర్పాటు చేయడం, తద్వారా భారతీయుల మనోవేదనలు బ్రిటీష్ వారికి చేరతాయని భావంచిన హ్యూమ్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి 1885లో ఐఎన్‌సీని స్థాపించారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ గుర్తు చేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో పార్టీ శ్రేణులతో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. నాడు ఇందిరాగాంధీ సారథ్యంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు గరేబి హఠావో నినాదం ఇస్తే నేడు రాహుల్ గాంధీ సోనియా గాంధీ సారథ్యంలో ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకుందని తెలిపారు. ఆల్ ఇండియా కాంగ్రెస్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచనలను పాటిస్తూ కాంగ్రెస్ లక్ష్యాన్ని చేరేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్‌టీయుసీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, వడ్డెబోయిన నరసింహారావు, రామూర్తి నాయక్, సాధు రమేష్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు బీహెచ్ రబ్బానీ, మొక్కా మైనారిటీ, కిసాన్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా తదితరులు పాల్గొన్నారు.





# సమస్యలను పరిష్కరించకపోతే ఆర్టీసీ అద్దె బస్సులను నిలిపివేస్తాం

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అద్దె బస్సు యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ రామారావుకు గురువారం సమస్యలతో కూడిన వినతిపత్రంను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రస్తుతం మహాలక్ష్మి పథకం వల్ల బస్సులలో ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగి డీజిల్ భారం అధికమవుతుందని, అందువలన ప్రస్తుం ఉన్న కేఎంపీఎల్ 5.66 నుండి అన్ని రకాల బస్సులకు 4.50గా, సిటీ బస్సులకు 4గా మార్చాలని ఆర్టీసీ డీపో మేనేజర్‌ను కోరారు. అదేవిధంగా ఇన్సూరెన్స్‌కు సంబంధిత ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కాబట్టి ఈ ఆర్థిక ఇబ్బందులను ఆర్టీసీ యాజమాన్యమే భరించాలని, కావున ప్రస్తుతం ఉన్న ఫ్లోర్ రేట్‌కు అదనంగా రూ.3/- కిమీ అధికంగా పెంచాలని, ఇట్టి సమస్యలపై పరిష్కారం చూపకపోతే ఈ నెల 5వ తేదీ నుండి అన్ని అద్దె బస్సులను నిలిపివేస్తామని పేర్కొన్నారు.

# మీ వెంటనే ఉంటాం..



**-ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు వదిలిపెట్టం**

**- ప్రలోభపెట్టి ఓట్లు లాక్కున్నారు.**

**- సింగరేణి కాలరీస్ వర్కర్స్‌యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 28 :** అన్ని ఏరియాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఎమ్మెల్యేలు, మంత్రులు సింగరేణి కార్మికులను ప్రలోభపెట్టి ఓట్లు లాకున్నారని, ఇచ్చిన హాములు అమలు చేసే వరకు వదిలి పెట్టమని మీ వెంటనే ఉంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య అన్నారు. ఆయన గురువారం మణుగూరు పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోల్లొజు అయోధ్యాచారి, మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సింగరేణిలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలిచిందని ఎంతో సంతోషంగా ఉందన్నారు. పదిఏళ్ల తర్వాత ఏఐటీయూసీకి గుర్తింపు వచ్చిందన్నారు. సింగరేణి సంస్థ ప్రైవేట్ పరం కాకుండా కాపాడుతామని, న్యాయమైన కార్మికుల హక్కులను సాధిస్తామని అన్నారు. మణుగూరు ఏరియాలో ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ పార్టీకి ఆఫీసుల్లేవ్, అడ్రస్ లేదు మంత్రి వచ్చి మాటలు చెప్పి ప్రలోభపెట్టారని అన్నారు. యువ కార్మికులను ట్రాన్స్‌పర్ పేరుతో, డబ్బులతో కార్మికులను ప్రలోభపెట్టారని అన్నారు. పినపాక ఎమ్మెల్యే కార్మికుల పక్షాన నిలబడేవారు కాదన్నారు. ఎన్నికల అధికారి నిర్లక్ష్యం వల్ల రెండు ఓట్ల వ్యత్యాసంలో ఓడిపోయామని, తమకు అన్యాయమని అన్నారు. ఎన్నికల అధికారిని కలిసి రీకౌంటింగ్ పెట్టాలని కోరినప్పటికీ పెడచెవిన పెట్టారని అన్నారు. రీకౌంటింగ్ పెట్టాలని ధరఖాస్తు పెట్టామని అవసరమైతే న్యాయపరంగా పోరాడుతామని ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టమని అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో పార్టీ, ఏఐటీయూసీ నాయకులు జంగ మోహన్ రావు, దుర్గ్యాల సుధాకర్, ఆవుల నాగరాజు, రాం నర్సయ్యలు పాల్గొన్నారు.






# పార్లమెంట్ ఎస్టీ స్థానాలన్ని ఆదివాసీలకే కేటాయించాలి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** ఆదివాసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎస్టీ పార్లమెంట్ స్థానాలు అన్ని పార్టీలు మహబూబాద్, ఆదిలాబాద్, అరకు ఎస్టీ పార్లమెంట్ స్థానాలన్నింటిని అన్ని రాజకీయ పార్టీలు ఆదివాసీలకే కేటాయించాలని జాతీయ ఆదివాసీ అఖిలపక్ష సంఘాల జేఏసీ జాతీయ కన్వీనర్ చందా లింగయ్యదొర రాజకీయ పార్టీలకు అల్టిమేట్ జారీ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఐటీడీఏ ప్రాంగణంలో జరిగిన అఖిలపక్ష సంఘాల సమావేశంలో పేర్కొంటూ గడిచిన 15 ఏళ్ళ నుండి ఎస్టీ స్థానాలను అసలైన ఆదివాసీలకు ఇవ్వకుండా నకిలీ గిరిజనులకు, వలస లంబాడీలకు కేటాయిండాన్ని తీవ్రంగ దుయ్యబట్టారు. రాబోయే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో అదిలాబాద్ (గోండు), మహబూబాబాద్ (కోయ), అరకు ఎస్టీ స్థానాన్ని (అసలైన ఆదివాసీ)లకు కేటాయించాలని కోరారు. గత 15 ఏళ్ళ నుండి ఉభయ రాష్ట్రాల్లో ఐటిడిఏ పాలనను నిర్వీర్యం చేశారని, కేంద్ర ప్రభుత్వ నిధులన్నింటిని దారి మళ్ళించారని తీవ్రంగా ఆక్షేపించారు. దీనిపై ఆదివాసీ హక్కులను చట్టాలను సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడేందుకు జనవరి మొదటి వారం నుండి జాతీయ ఆదివాసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మూడు పార్లమెంట్ పరిధిలో ఆదివాసీ రాజ్యాధికార చైతన్యయాత్ర చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఏ రాజకీయ పార్టీ అయితే ఆదివాసీలకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వని పక్షంలో ఆ రాజకీయ పార్టీలను గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల నుండి తరిమి కొట్టడానికి కూడా సిద్ధమవుతామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆదివాసీ సీనియర్ నాయకులు చిచ్చరి శ్రీరామ్మూర్తి, ఆదివాసీ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణదొర, జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు వజ్జ నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర, మండల అధ్యక్షుడు కొమరం శ్రీను, జిల్లా కార్యదర్శి వుకె సోమరాజు, భద్రాచలం టౌన్ అధ్యక్షుడు నూపా శ్రీరాములు, ఆంధ్ర రాష్ట్రం ఆదివాసీ నాయకులు సోయం సుక్రామ్, తుర్రం మురళి, మహిళా కార్యదర్శి కుంజా దుర్గ తదితదరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభను సందర్శించిన జిల్లా ఎస్పీ

**పాల్వంచ క్రైం, డిసెంబర్ 28 - ప్రభాతవార్త:**



పాల్వంచ పట్టణంలోని గాంధీనగర్‌లో జరిగిన ప్రజాపాలన గ్రామసభను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సందర్శించి పరిశీలించారు. టీమ్ లీడర్ ఏఈ రాజేష్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 350 ధరఖాస్తులు స్వీకరించినట్లు ఎస్పీ తెలియజేశారు. ఆయన వెంట డీఎస్పీ వెంకటేష్, సీఐ వినయ్‌కుమార్, ఎస్సైలు ఉన్నారు.




## ప్రజా పాలన కార్యక్రమానికి విశేష స్పందన

*పినపాక, డిసెంబర్ 28, ప్రభాతవార్త*



అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందించే నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. తొలిరోజు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సీతంపేట, సీతారాంపురం, భూపాలపట్నం, వెంకటాపురం, కిష్టాపురం పంచాయతీల్లో సంక్షేమ పథకాల లబ్ధి కోసం ప్రజలు అధికారులకు దరఖాస్తులను అందజేశారు. మండల తహసీల్దార్ వీరభద్రప్రసాద్, భూపాలపట్నం పంచాయతీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.చంద్రశేఖర్, సీతారాంపురం మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, వెంకటరావు పేట పంచాయతీ, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, కిష్టాపురం పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా ఉంటూ దరఖాస్తుదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా హెల్ప్‌డెస్క్‌ను సైతం ఏర్పాటు చేశారు. ప్రాథమిక వైద్యశాల సిబ్బంది ప్రజలకు ఆరోగ్యం సలహాలతో పాటు మందులను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందించే నేపథ్యంలో వారి దగ్గరి నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పంచాయతీ అధికారి పవన్ కుమార్ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం

*కరకగూడెం,ప్రభాతవార్త:*

మండలం కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సం వేడుకను గురువారం వైభవంగా నిర్వహించారు. కరకగూడెం కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండల అద్యక్షులు సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలుపంచారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రెటరి మిట్టపల్లి నితిన్. కరకగూడెం మండలకిసాన్ అద్యక్షులు నాగబండి వెంకటేశ్వర్లు, మండల యువజక అద్యక్షులు కునుసోత్‌సాగర్, మండల మహిళా అద్యక్షురాలు చందా వెంకటరత్తమ్మ, యర్రా సురేష్, జలగం కృష్ణ తధితరులు పాల్గొన్నారు.



# మొదలైన ప్రజాపాలన సదస్సులు

## అన్నీ పథకాలకు ఒకే దరఖాస్తు

*కరకగూడెం,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అభయహస్తం కార్యక్రమం కింది గురువారం నుండి కరకగూడెం మండలంలో అధికారులు లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. మొదటి రోజు తుమ్మగూడెం పంచాయతీలో 178, వట్టంవారిగుంపు పంచాయితీలో 158 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 31, జనవరి 1 సెలవు తేదీలు మినహాయించి మిగతా అన్నిరోజుల్లో ఉదయం 8 గంటల నుంచి మద్యహ్నాం 12 గంటల వరకు మళ్లి మద్యహ్నాం నుండి సాయంత్రం 6 గంటల వరుకు గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాపాలన సదస్సుల ద్వారా అభయహస్తం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు



తెలిపారు. ప్రతి పథకానికి వేరువేరుగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేకుండా ఏ పథకానికి అర్హులైనవారు ఆ పథకానికి అవసరమైన వివరాలను మాత్రమే దరఖాస్తు ఫారంలో నింపాలి. అన్నీ పథకాలకు అర్హులైనవారు ఒకే దరఖాస్తులో ఆయా వివరాలను నింపితే సరిపోతుంది, దరఖాస్తుదారులు దరఖాస్తు ఫారంతో పాటు రేషన్ కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలు దరఖాస్తుదారుని ఫోటోలు ఇవ్వాలి పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారాన్ని వార్డు సభల్లో అందజేయాలి. ఆపై దరఖాస్తులను స్వీరించిన అధికారి సంతకం చేసి మీ దరఖాస్తు తీసుకున్నట్లుగా రసీదును ఇస్తారు. ఆపై వాటిని పరిశీలించి లబ్దిదారుల ఎంపిక జరుపుతారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*అశ్వాపురం,డిసెంబర్28,ప్రభాతవార్త.*



ప్రతి గడపకు సంక్షేమ పథకం అందించాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. గురువారం ఆయన అమెర్దాలో ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతోపాటు ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రజలవద్దకే వెళ్ళి ప్రజాపాలన ద్వారా 6గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ నెల 28నుండి జనవరి 6వరకు పనిదినాలలో జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలోని ప్రతివార్డులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి రైతుభరోసా చేయూత గృహజ్యోతి ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులు ప్రజలకు ఉచితంగా అందజేస్తున్నామని ఎవరైనా దరఖాస్తులను అధిక ధరలకు విక్రయిస్తే పోలీసు కేసులతోపాటు కేంద్రాలను మూసివేస్తామని తెలిపారు. ప్రజలు దళారులను నమ్మొద్దని ఎవరైన తప్పుదోవ పట్టిస్తే కేసులు నమోదు చేస్తామని సూచనలు సలహాలకొరకు ప్రజాపాలన కేంద్రాల అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం

*అశ్వాపురం,డిసెంబర్28,ప్రభాతవార్త.*



కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం మొండికుంటలోని పార్టీ కార్యాలయంలో ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు కొండాబత్తుల ఉపేందర్ జెండాను ఆవిష్కరించగా మరో సీనియర్ నాయకులు గుత్తికొండ పాములు కందాల వెంకటరెడ్డి పగడాల మల్లారెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కమటం నరేష్ మాట్లాడుతూ నాటి నుండి నేటివరకు పార్టీ సాధించిన ఘనతను వివరిస్తూ పార్టీకోసం పనిచేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు వుంటుందన్నారు. నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి నాయకులు కోట బిక్షంరెడ్డి ముస్కు వీరారెడ్డి మారోజు కృష్ణమాచారి సుతారపు రంగయ్య కొప్పుల శ్రీనివాసరెడ్డి జెట్టి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## అభయ హస్తం పేదల నేస్తం

### వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి

*పినపాక, డిసెంబర్ 28, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం గ్యారంటీ పథకాలకు పేద లబ్దిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరించే బృహత్కర కార్యక్రమం చేపట్టిందని, అభయ హస్తం పేదలనేస్తం అని పేదలకఉ ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని పథకాలకు ఒకే ఒక దరఖాస్తు రూపొందించారని వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా గురువారం వెంకట్రావుపేట, కిష్టాపురం, సీతారాంపురం, భూపాల పట్నం గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలు ఆయన హాజరై మాట్లాడారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత ఐదు పథకాలకు సంబంధించిన వివరాలు ఒకే దరఖాస్తులో ఉన్నాయని, ప్రతి పథకానికి వేర్వేరుగా దరఖాస్తు చేసుకోనవసరం లేకుండా ఏ పథకానికి అర్హులైన వారు ఆ పథకానికి అవసరమైన వివరాలు మాత్రమే దరఖాస్తు ఫారంలో నింపాల్సిన ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. దరఖాస్తు ఫారంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, దరఖాస్తుదారుడు ఫొటో ఇవ్వాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీతారాంపురం గ్రామ పంచాయతీలో ఎంపిడిఓ చంద్రశేఖర్, భూపాల పట్నం గ్రామ పంచాయతీలో తహసీలానదర్ వీరభద్రప్రసాద్, వెంకటరావుపేట గ్రామ పంచాయతీలో ఎంపిఓ వెంకటేశ్వరరావు, కిష్టాపురం, పంచాయతీలో మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, విద్యుత్, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఐకెపి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలకు అనూహ్యస్పందనర

*అశ్వాపురం,డిసెంబర్28,ప్రభాతవార్త.*



ప్రజాపాలన గ్రామసభలు గురువారం మండలంలోని అమెర్దా అమ్మగారి పల్లి ఆనందాపురం బట్టీలగుంపు తుర్రంవా రిగూడెంలో ప్రారంభమ య్యాయి . ఈ కార్యక్రమానికి ప్రజలనుండి అనూహ్య స్పందన లభించింది. ప్రభుత్వం అమలుచేయనున్న 6గ్యారెంటీలకు ప్రజలనుండి గ్రామసభ అధికారులు వందలాదిగా దరఖాస్తులు అందుకున్నారు. ఎంపీపీ ముత్తినేని సుజాత ప్రారంభమైన అన్ని గ్రామసభలను సందర్శించారు. ప్రభుత్వం అమలుచేయనున్న సంక్షేమ పథకాలకు అర్హులందరికీ న్యాయం జరిగేలా దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. గ్రామసభలకు టీమ్ లీడర్లుగా తహశీల్దార్ నరేష్ ఎంపీడీఓ వరప్రసాద్ ఎంపీఓ శ్రీనివాస్ పీఆర్ ఏఈ చక్రధర చారి నియమితులైనారు.

# తెలంగాణ వచ్చినా మనకు ఇంకా స్వతంత్ర్యం రాలేదు

- తెలంగాణ ఏర్పడిన నుండి తెల్లరేషన్‌కార్డు ఇచ్చిన దాఖలాలు లేవు

-తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనను విజయవంతంచేయాలి



**మహబూబాబాద్,డిసెంబర్28,ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారెంటీల ధరఖాస్తు ఫారాన్ని పూర్తిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని పలువార్డుల్లో పర్యటించి ప్రజాపాలన ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 28నుండి జనవరి 6వరకు వారం రోజుల పాటు ధరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. అధికారులు అందుబాటులో లేకపోయినా సంబందత అధికారికి తమ ధరఖాస్తును ఈ నెల 6లోగా అందజేయవచ్చున్నారు. ఒక కుటుంబానికి ఒకే ధరఖాస్తును అందజేయాలన్నారు. ధరకాస్తు ఫారంలో చివరి పేజిలో ఉన్న రశీదును సంబదిత అధికారి నుండి తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం 2014 నుండి ఇప్పటి వరకు ఏ ఒక్కరికి తెల్లరేషన్‌కార్డు ఇచ్చిన దాఖలాలే లేవన్నారు. పేదోడు కలలు కన్న సహకారం ఈ సంవత్సరం లోపే తీరుతాయని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలంటే ప్రతి ఒక్కరు తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, అదేవిధంగా ఆధార్‌కార్డు లేని వారు తెల్లపేపర్ మీద రాసి ఇస్తే వెరిఫికేషన్ చేసి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని హామి ఇచ్చారు. నెల రోజుల లోపే కొత్త రేషన్‌కార్డులను అందజేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా నిజమైన అర్హులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. గత పాలకులు గులాబి కండువా వారికే సంక్షేమ పథకాలు వర్తింపజేశారని తీవ్రంగా ద్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఈ పది సంవత్సరాలు ఒక రాక్షస పాలన నుండి విముక్తి పొంది ఈ కొత్త సంవత్సరంలో తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యంలో సుభిక్షంగా ఉంటారని నమ్మి మమ్మలను అత్యధిక మెజార్టీతో గెలిపించారని వారి నమ్మకాన్ని మేము వమ్ము చేయకుండా తెలంగాణ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని నిలబెట్టడానికి సహశక్తులా కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్, జెసి డేవిడ్, ఆర్డివో అలివేలు, సూర్యనారాయణ, డిఎస్పి సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఫరీద్, సూర్నపు సోమయ్య, మున్సిపల్ డిఈ ఉపేందర్, సంబందిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు కౌన్సిలర్ చెలమల నారాయణ, ప్రవీణ్, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

## ఆరు హామీలపై ప్రజలవద్దకు ప్రజాపాలన

**ఆళ్లపల్లి డిసెంబర్28 ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చడంకోసం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రభుత్వ ప్రజాపాలన ఎర్పాటు చేసింది దీనిలో బాగంగా మండలంలో అదికారులు స్పెసల్‌అదికారి వెంకటేశ్వర్లు ఎంపిడీఓ రామారావు,తాశీల్దార్ వీరబద్రం,ఎంపిపి మంజు భార్గవి ప్రజలవద్దకు చేరినా ప్రజాపాలన మొదటి గురువారం రోజు మారుమూల అడివిలో ఉన్న అడివి రామారం దోంగతోగు పంచాయితీలలో గ్రామసభలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు గృహలక్ష్మీ రైతుభరోసా,ఇందిరమ్మ ఇండ్లు,గృహజ్యోతి,ప్రజలకు తెలియజేసి ప్రజలనుండి ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల పై దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని వారు అన్నారు.దొంగతోగు గ్రామపంచాయితీలో 31 దరఖాస్తులు వచ్చాయని అడివి రామారం పంచాయితీలో36 దరఖాస్తులు వచ్చాయని వారు అన్నారు.ప్రజాపాలనలో బాగంగా ప్రజలకు ఎటువంటి అవంచనీయాలు జరగకుండా డాక్టర్ రేవంత్ వైద్యసిబ్బందితో పస్టఎయిడ్ సెంటర్ ఎర్పాటు చేసి మందులు పంపిణి చేశారు. ప్రజపాలన ప్రజలు ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు దరాఖాస్తులు తీసుకొనుటకు అదికారులు ప్రజాప్రతినిదులు ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు గ్రామ పంచాయితీలలో గ్రామసభలు ఎర్పాటు చేసి దరఖాస్తులు తీసుకుంటామని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనువాసరావు,ఆర్ఐ బుల్లిబాబు,ఎస్ఐ రతీష్,స్థానిక సర్పంచ్ పాయం శ్రీదేవి కార్యదర్శులు తదితరులు పాల్గోన్నారు.

# నిరుద్యోగుల సమస్యకు పరిష్కారం చూపాలని మంత్రికి వినతి



**ఇల్లందు,అర్బన్,డిసెంబర్27, ప్రబాతవార్త:**

శాసన సభ వ్యవహారాల ఇంచార్జీ,ఐటీశాఖ మంత్రి దూద్దిల శ్రీధర్‌బాబును యంగ్ ఇండియా యుత్ ఆసోసియోషన్ అధ్వర్యంలో అయన క్యాంపుకార్యలయంలో గురువారం కలిసి అయనను పూలమాల,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగ అ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సిలివేరిఉమాశంకర్ మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో పీసీసీ అధ్యక్షుడు,ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ సమస్యను పరిష్కరించేలా చూడాలన్నారు.నిరుద్యోగులు ఎదురుకుంటున్న సమస్యలను స్వయంగ సీఎంకు వివరించేందుకు అవకాశం కలిపించాలని మంత్రిని కోరారు.

## అర్హులందరికి ఆరు గ్యారెంటీలను అందిస్తాం



**ఇల్లందు,అర్బన్,డిసెంబర్28, ప్రబాతవార్త:**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగ చేపట్టిని ప్రజాపాలన కార్యక్రమం ద్వార పేద ప్రజలకు ఆందించే ఆరు గ్యారంటీల పథకాల అమలు కార్యక్రమాన్నిఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం మున్సిపాల్టీ పరిధిలో ప్రారంభించారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సోనియాగాంధీ రూపొందించిన ఆరు గ్యారీంటల సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమంచేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో బృందాలుగా ఏర్పడిన అధికారులు సిబ్బంది,ప్రజలకు ఉచితంగ దరఖాస్తులుఅందజేసి వారి వద్ద నుంచి తిరిగి తీసుకోవటం జరుగుతుందన్నారు.పథకాల అమలు విషయంలో దళారులను నమ్మ వద్దని,ఇలాంటి వారు ఉంటే వారిపైకఠిన చర్యలు తప్పవన్నారు.ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో ఒకటైన మహిలలకు ఉచిత బస్ ప్రయాణం,ఆరోగ్య శ్రీ పథకం పరిధిని రూ.10లక్షలకు పెంచటంజరిగిందన్నారు.ఈ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ప్రజలకు అన్ని సౌకర్యలు కలిపించాలన్నారు.అదికారులు,ప్రజా ప్రతినిధులు సమిష్టిగాపనిచేయాలలిని ఎట్టి పరిస్థితిలో ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయవద్దన్నారు.మొదటి రోజు 1,19,20 వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటటి వెంకటేశ్వరరావు,వార్డు కౌన్సిలర్లు వార రవి,పత్తి స్వప్న,మొగిలి లక్ష్మి,వార్డు ప్రత్యేక అధికారులు, సీఐ కరుణాకర్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

**గార్ల, డిసెంబర్28 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటప్రకారం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సంక్షేమపథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ అన్నారు. సత్యనారాయణపురం గ్రామపం చాయితీ కార్యాలయంలో గురువారం గ్రామసభలో ఆమే ముఖ్యఅతిధిగా పాల్గొని సర్పంచ్ బాదావత్ రాందాస్, ఉపసర్పంచ్ లలిత, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, ఎంపిడిఓ రవీందర్, ఎస్సై జీనత్‌కుమార్, కార్యదర్శి కిషన్, లతో కలిసి అర్హులకు సంక్షేమ పథకాల ధరఖాస్తులను ప్రారంభించి అందించారు. రాష్ట్ర అభివృద్ది కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేయనున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టి ఈరోజు ప్రజలకు అందుబాటులోకి తేనున్నారని, జనవరి6 వరకు అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలకు ధరఖాస్తులుచేసుకోవాలని సూచించారు.




## విధులపట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

**గుండాల, డిసెంబరు 28 ప్రభాతవార్త :**

విధులపట్ల ఉపాద్యాయులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మండల విద్యాశాఖ అధికారి పి కృష్ణయ్య అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా గురువారం పాఠశాలలకు గైర్‌హాజరైన చింతలపాడు, రోళ్ళగడ్డ ప్రాథమిక పాఠశాలల ఉపాద్యాయులకు ఎంఈవో షోకాజ్ నోటీసులు జారీ చేసారు. అంతే కాకుండా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ముందస్తు అనుమతులు లేకుండా సెలవులు పెట్టుకోకూడదని ఉపాద్యాయులకు సూచించారు.

## ఆరు గ్యారెంటీలపై గ్రామ సభలు ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ



**గుండాల, డిసెంబరు 28 ప్రభాతవార్త :**

నూతనంగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం గురువారం మండలంలోని లింగగూడెం, రోళ్ళగడ్డ గ్రామ పంచాయితీలలో ఆరు గ్యారెంటీలపై గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజలకు అందజేసేందుకు స్వయంగా అధికార్లు ప్రజల వద్దకే వెళ్ళి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు అందేంత వరకు ఇచ్చే రశీదు ప్రజలు భద్రపరుచుకోవాలని అధికార్లు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డిసివో వెంకటేశ్వర్లు, తసీల్‌దార్, ఎంపిడివో తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించాలి : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరుగ్యారెంటీల ప్రజాపాలన పై ప్రోటోకాల్ పాటించని అధికార్లపై చర్యలు తీసుకోవాలని జడ్‌పిటిసి రామక్క, ఎంపిపి ముక్తి సత్యంలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రోళ్ళగడ్డ, లింగగూడెంలో నిర్వహించి గ్రామ సభలకు జడ్‌పిటిసికి, ఎంపిపికి సమాచారం ఇవ్వకుండా ప్రోటోకాల్ పాటించని అధికార్లపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు.

## కాంగ్రేస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నడికూడ,ప్రభాతవార్త:**

కాంగ్రేస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నడికూడలో ఘనంగా జరిగాయి.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రేస్ పార్టీ గ్రామ నాయకుల ఆద్వర్యంలో నడికూడలో కాంగ్రేస్ పార్టీ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతుందన్నారు.ప్రజల వద్దకే పాలన సాగేలా ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరుగ్యారంటీ హామీలను నెరవేర్చేందుకు ప్రతీ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రజలు ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి సహకారంతో పరకాల నియెజక వర్గం అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నడికూడ మండల ప్రధానకార్యదర్శి మలహాల్‌రావు,గ్రామ కమిటి అద్యక్షుడు తాళ్ల నవీన్,నాయకులు వాంకె రాజయ్య.ఏండిగ రాజేశ్వర్‌రావు,నాయకులు దుప్పటి అయిలయ్య మండల యూత్ నాయకులు రావుల సురేష్,తాళ్లపల్లి యుగేందర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.నడికూడ మండలంలోని ప్రతీ గ్రామంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు పార్టీ జెండా ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు.

# అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గురువారం మండల పరిధిలోని నకిరిపేట, వేపలగడ్డ, ఉప్పుసాక గ్రామ పంచాయతీలో అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి మహాలోక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారు. ఆయా గ్రామ పంచాయితీలో టీం లీడర్స్ ఆధ్వర్యంలో సర్పంచ్‌ల అధ్యక్షతన ముందస్తుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపించిన సందేశాన్ని చదివి వినిపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసిల్దార్ తిరుమలచారి, ఎంపీడీఓ వివేక్రామ్, వ్యవసాయ శాఖాధికారి ఆర్.శంకర్ పర్యవేక్షణలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది, పలు విభాగాలకు



చెందిన కాంట్రాక్ట్ ఉద్యోగులు సహాయకులుగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు వారికి సహకరించారు. ఈ సందర్భంగా టీం లీడర్స్ మాట్లాడుతూ.. ఒకే దరఖాస్తులో కుటుంబ మొత్తం వివరాలను నింపి దరఖాస్తును ఇవ్వాలని తెలిపారు. ఈ దరఖాస్తులను పూర్తి ఉచితంగా ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులు పూర్తి చేయటానికి అన్ని కేంద్రాల్లో హెల్ప్ డెస్కలను ఏర్పాటు చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ ఎనుమల్లేష్ వేపలగడ్డ గ్రామపంచాయతీలో, అదనపు కలెక్టర్ రాంబాబు నకిరిపేట గ్రామపంచచాయతీలో నిర్వహిస్తున్న అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని సందర్శించి,



దరఖాస్తులను స్వీకరిస్తున్న విధానన్ని పరిశీలించారు. కాగా స్వీకరించిన దరఖాస్తుల వివరాలు నకిరిపేట 336, వేపలగడ్డలో 282, ఉప్పుసాకలో 613 మొత్తం 1231 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శర్వా వెంకటేశ్వర్లు, పాయం వెంకటేశ్వర్లు, కుంజా చిన్నబాయి, ఎంపీఓ సునీల్ శర్మ, ఏపీఎం నాగార్జున, ఏఎస్ఐ సత్యనారాయణ, ఏఈఓ రవితేజ, సిడిపిఓ, ఏసీడీపీఓ, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఐకేపీ సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

# అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
శ్రీరామ జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల ప్రముఖులకు, అయోధ్య స్వర్ణ అక్షింతలు, వారి వారి గ్రామాల్లో జనవరి 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు గడపగడపకు పంచుట కోరుకు బాధ్యతలు తీసుకున్న భక్తులకు, కార్యకర్తలు అందరికీ బుధవారం సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేకూరి రామచంద్ర రావు మార్గదర్శనం చేశారు. ఈ రామకార్యం కొరకు నియమించిన గ్రామ కమిటీ సభ్యులకు శ్రీరామ స్వర్ణ అక్షింతలు, చిత్రపటంలకు, కరపత్రములకు ప్రత్యేకమైన పూజల నిర్వహించి పంపిణీ చేశారు. అనంతరం అయోధ్య నుండి వచ్చిన రామ రథం సాకేతపురి పురవీధులలో ఆంజనేయ స్వామి ఆలయం నుండి ఈస్ట్ గేట్ మీదుగా శ్రీ సత్యనారాయణ స్వామి ఆయలం వరకు పవిత్రమైన అక్షింతలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీరామ జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్ట్, బూర్గంపహాడ్ మండల కిమటీ పీసపాటి నాగభూషణ శాస్త్రి, పిచ్చయ్య నాయుడు వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో తిరుపతిరావు, ఒరుగంటి సురేష్ కుమార్, ఎంవి.సుబ్రహ్మణ్యం, సాయి కిరణ్ శర్మ, రామాంజనేయులు, తిరుపతిరావు, జే.గోవర్ధన్, బిఎంఎస్ వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు 10/10 గ్రేడ్ వచ్చేలా కృషి చేయండి

**భద్రాచలం ప్రభాతవార్త:**
గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో పదవ తరగతి చదువు చిన్న గిరిజన బాలబాలికలపై అత్యుత్తమ శ్రద్ధ కనబరచి ఇప్పటినుండే పదవ తరగతిలో 10/10 గ్రేడ్ వచ్చేలా సంబంధిత ఏటీడీఓలు, హెచ్‌ఎంలు, వార్డెన్లు చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం ఐటీడీఏ సమావేశం మందిరంలో దమ్మపేట డివిజన్ ఏటీడీఓల పరిధిలోని హెచ్‌ఎం, వార్డెన్‌లతో రాబోయే పదవ తరగతి పరీక్షల నిర్వహణపై తీసుకోవలసిన చర్యలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో ముఖ్యంగా దమ్మపేట డివిజన్ పరిధిలోని పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థుల పట్ల సంబంధిత హెచ్‌ఎంలు, వార్డెన్లు, సబ్జెక్టు టీచర్లు పిల్లలు 100 శాతం హాజరయ్యే విధంగా కృషి చేయాలని, అలాగే సబ్జెక్ట్ టీచర్లు ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు హాజరు కావాలని, ఇప్పటి నుండే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు వంద రోజుల ప్రణాళిక ప్రకారం డైలీ స్లిప్ టెస్ట్, వారం వీక్లీ టెస్ట్



తప్పనిసరిగా నిర్వహించాలని, ముఖ్యంగా ఈ గ్రేడ్ ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. హెచ్‌ఎం, వార్డెన్లు, సబ్జెక్టు టీచర్లు అందరు తప్పనిసరిగా స్థానికంగా ఉండాలని, పాఠశాలలకు సరఫరా చేసిన స్టడ మెటీరియల్స్, ముఖ్యంగా కంప్యూటర్, సిసి కెమెరాలు, టీవీలు సక్రమంగా పనిచేయాలని, ప్రొజెక్టర్ పనితీరు విద్యార్థులకు ఏ విధంగా కంప్యూటర్ ద్వారా పాటలు బోధిస్తున్నది, వాటి వివరాలు పొందుపరచాలని అలాగే కంప్యూటర్ ప్రొజెక్టర్ డైలీ విద్యార్థులకు బోధించడానికి ప్రత్యేకంగా ఒక టీచర్‌ను నామినేట్ చేయాలని, అందుకు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. పదో తరగతిలో స్లో లెర్నర్ విద్యార్థుల కొరకు రూపొందించిన స్టడీ మెటీరియల్స్, సబ్జెక్ట్ టెక్ట్స్



బుక్స్ ఇప్పటికే సరఫరా చేసినందుకు ప్రతిరోజు విద్యార్థుల చేత వారికి అర్ధమయ్యే రీతిలో చదివించాలని, పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు తీసుకొని ప్రత్యేకమైన మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారం అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అందుకు వార్డెన్లు ప్రతిరోజు మెనూ సక్రమంగా అందుతున్నది లేనిది చూడాలని అన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో మాత్రం 10/10 రిజల్ట్ వచ్చేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంఓ రమణయ్య, దమ్మపేట ఏటీడీఓ చంద్రమోహన్, జిసిడిఓ అలివేలు మంగతాయారు, రమణమూర్తి, హెచ్‌ఎంలు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌కే మమత సంస్థ ఆధ్వర్యంలో వర్క్ షాప్

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
ఐటీసీ ఎంఎస్‌కే మమత సంస్థ హెచ్‌ఐఎంసి వారి ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఐటీసీ ఎంఎస్‌కే మమత సంస్థ వర్క్ షాప్ నిర్వహించారు. ఐటిసి వారి సహకారంతో మమత సంస్థ నిర్వహిస్తున్న నూతన మాత శిశు సంరక్షణ ప్రాజెక్టు ప్రారంభించారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలలో అనీమియ నివారణ, పోషకారం తీసుకోకపోవడం వల్ల పిల్లలలో కలిగే న్యూట్రీషియన్ లోపం గురించి తెలియజేయడం, నివారించుట గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యరకమంలో డాక్టర్ చైతన్య, సీడీపీఓ సీత, ఏసీడీపీఓ సోనీ, రేవతి, డాక్టర్ పూజ, సువర్ణ, డాక్టర్ సాహితి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు, ఐటీసీ ఎంఎస్‌కే పిఓ సుజిత్రా, మమత సంస్థ నుండి డాక్టర్ ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఐదు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో పథకాల అమలుకై తొలిరోజు మండల పరిధిలోని బాలరాజు గూడెంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె



ఆదినారాయణ పాల్గొన్నారు. గురువారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పలువురి నుండిదరఖాస్తులు స్వీకరించి వారికి రశీదు అందజేసే విధంగా చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలనే ఉద్దేశ్యంతో 100రోజుల్లో ఎన్నికల్లో చెప్పిన ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతీపేదవానికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు,వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, తహశీల్దార్ ముజాహుద్దీన్, ఎంపిడిఓ నాగేశ్వరరావు, ఐకెపి, అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు





**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:**
అర్హులైన ప్రతీఒక్కరికి సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభించిన ఐదు గ్యారెంటీల అమలు ప్రజాపాలన గ్రామ సభల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అచ్యుతాపురం గ్రామంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన హామీల అమలులో భాగంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ప్రతీ ఒక్కచికి ప్రభుత్వ ఫథకాలు అందేవిధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి,తహశీల్దార్ కృష్ణప్రసాద్,ఎంపిడిఓ శ్రీనివాసరావు, జూపల్లి రమేష్, మొగళ్ళపు చెన్నకేశవ రావు,సత్యనారాయణచౌదరి,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## తొలిరోజు 971 దరఖాస్తులు

**అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదు గ్యారెంటీల అమలులో భాగంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామ సభ తొలిరోజు విజయవంతమైంది. మండలంలోని ఐదు గ్రామ పంచాయతీలలో జరిగిన గ్రామ సభల ద్వారా పలు పథకాల కోసం మొత్తం 971 దరఖాస్తులు రావడం జరిగిందని అధికారులు తెలిపారు. ఇందులో అచ్యుతాపురం గ్రామ సభలో 290, కేశప్పగూడెంలో 165, రామన్నగూడెంలో 241 రెడ్డిగూడెంలో 168, మొద్దులమడలో 107 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

# ప్రజా పాలన గ్రామ సభలకు అనూహ్య స్పందన

## గ్రామ సభల్లో 90శాతం మంది అర్జీలు



*కారేపలి, డిసెంబర్ 28, ప్రభాతవార్త :*
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 6గ్యారంటీ హామీల పథకాలను అమలుకు సంబంధించి గురువారం ప్రారంభమైన ప్రజా పాలన గ్రామ సభలకు ప్రజల నుండి అనూహ్యస్పందన లభించింది. మండల పరిధిలోని కొమ్ముగూడెం, అప్పాయిగూడెం, టేకులగూడెం, గాంధీనగరం, బజ్జతండా, మంగళ్‌తండా గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు జరిగాయి. ఈ సభలకు హాజరైన ప్రజలు 90శాతం మందికి పైగా ధరఖాస్తు ఫారాలు పూర్తి చేసి అధికారులకు గురువారం అందజేశారు.



కొమ్ముగూడెం గ్రామ సభల్లో ఎంపీపీ మాలోత్ శకుంతల, ఎంపీడీవో ఎన్ చంద్రశేఖర్‌లు హాజరు కాగా టేకులగూడెం గ్రామ సభల్లో ఎమ్మార్వో వంకాయల సురేష్‌కుమార్, అప్పాయిగూడెం గ్రామ సభల్లో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్‌లు హాజరైయ్యారు. గ్రామ సభల నిర్వహణకు సంబంధించి మండల అధికారులు ముందస్తుగా ఏర్పాటు చేయడంతో ఏలాంటి వివాదాలకు తావివ్వకుండా ప్రశాంతంగా గ్రామ సభలు జరిగాయి. లబ్దిదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించిన తర్వాత వారికి రశీదులు అధికారికి అందజేశారు. అన్ని గ్రామా సభలలో ధరఖాస్తులను తీసుకున్న స్దానిక పంచాయితీ కార్యదర్శి రశీదును ధరఖాస్తుదారుడుకి అందజేసి, రికార్డు పుస్తకంలో సంతకం తీసుకున్నారు. టేకులగూడెంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య గ్రామ సభలను సందర్శించి అదికారులతో మాట్లాడారు. మండలంలోని పంచాయితీ కార్యదరుశ్రలు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు, డ్వాక్రా సిబ్బంది, గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామ సభలలో పాల్గొని ధరఖాస్తులు నింపడం, పూర్తి చేసిన ధరఖాస్తులు తీసుకోవడం, రశీదులు ఇవ్వడం తదితర విధులు నిర్వహించారు. కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు, గ్రామ సభలను సందర్శించి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమలో



ఆయా గ్రామ పంచాయితీల సర్పంచులు కల్తీ భద్రమ్మ, సూర్ణపాక అనసూయ, బిజ్జ రాము, బానోతు సంధ్య, అజ్మీర్ అరుణ, పిల్లలమర్రి స్వర్ణ, కార్యదర్శులు భాస్కర్, నాగేంద్రబాబు, రవి, రాకేష్, తిలక్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ కీలక పాత్ర

*కారేపల్లి,డిసెంబర్ 28, ప్రభాతవార్త :*
స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ కీలకపాత్ర వహించడమే కాకుండా ప్రజా ఉద్యమాలు మమేకమై స్వాతంత్ర్య వచ్చేంతవరకు పోరాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో గురువారం 139వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాస్ పర్యవేక్షణలో పార్టీ జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.... నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. 1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72మందితో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. దేశంలో



ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ అని అన్నారు. ఎంతో మంది స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములు అయ్యి కుటుంబాలను, ఆస్తులను త్యాగం చేసి ఏళ్ళ తరబడి జైళ్ళలో మగ్గి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, పోలగాని శ్రీనివాసరావు, సురేందర్, మణి, వాంకుడోత్ గోపాల్‌నాయక్, తాజుద్దీన్, గమిడీ నర్సింహారావు, పార్టీ నర్సయ్య, రాములు, సుముద్రాల వీరన్న, మాలోత్ పాండ్యా ఆదర్ల ఉపేందర్, మద్యపాన కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే ప్రజాస్వామ్య పాలన

*కారేపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త :*
ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ వెనక్కు తగ్గదని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజాస్వామ్య పాలన సాధ్యమవుతుందని సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల గురువారం పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలన గ్రామ సభలలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20రోజులలోపే ఎన్నికల హామీలైన 6గ్యారంటీల అమలుకు ప్రజాపాలన పేరుతో గ్రామసభలు నిర్వహించి, ధరఖాస్తులు స్వీకరించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తవుద్ధి కనిపిస్తుందన్నారు. ఇప్పటికే ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలందరూ ఆనందాలు వెలిబుచ్చుతున్నారన్నారు. ఇతర గ్యారంటీలను అమలు చేసేందుకు ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా ప్రజా పాలన పేరుతో నేరుగా ధరఖాస్తులు తీసుకొని ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దరఖాస్తుదా రులకు పైసా ఖర్చు లేకుండా ధరఖాస్తు ఫారంతో సహా అందజేసి అన్ని పథకాలకు ఒక ధరఖాస్తును ఏర్పాటు చేసి అందరి అధికారుల భాగస్వామ్యంతో ధరఖాస్తులు స్వీకరించడం ద్వారా ప్రజలకు విలువైన సమయాన్ని మండల కార్యాలయాలకు వచ్చి ధరఖాస్తు చేసుకునే వ్యయ ప్రయాసలకు అంతం కలిగిందన్నారు. రాబోయే కాలంలో సైతం ఎన్నికలకు ముందు ప్రకటించిన విధంగా అన్ని రకాల హామీలను నెరవేర్చే పాలనను లికిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాజుద్దీన్, పిల్లలమర్రి లక్ష్మణ్, రఘు, ధారావత్ వినోద్, ధారావత్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.






## జగన్‌కు నివాళులర్పించిన బీఆర్ఎస్ నేతలు



*కారేపల్లి,డిసెంబర్ 28, ప్రభాతవార్త :*
ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందిన ఉపాధ్యాయుడు బానోత్ జగన్‌నాయక్ కుటుంబాన్ని బీఆర్ఎస్ నేతలు గురువారం పరామర్శించారు. మండల పరిధిలోని వెంకటయ్యతండా గ్రామంలో దశధిన కార్యక్రమానికి హాజరై జగన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైరా నియోకవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తిలో జగన్ మంచి పేరు తెచ్చుకున్నాడని గుర్తు చేశారు. చిన్న వయస్సులో అనారోగ్యానికి గురై మృతి చెందడం చాలా బాధాకరమని, వారి కుటుంబానికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉమాశంకర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, వెంకటేశ్వరస్వామి దేవస్దానం సంత చైర్మన్ అడ్డగోడ ఐల్లయ్య, సొసైటి వైస్ చైర్మన్ ధారావత్ మంగిలాల్, సర్పంచ్‌లు కిషోర్ కుమార్, నాయకులు అజ్మీర వీరన్న, బానోత్ బాలు నాయక్, కోటి, కరణ్‌సింగ్, పుట్ట నాగేశ్వరరావు, హరి తదితరులు పాల్గొన్నారు.

## తోటి ఉపాధ్యాయున్ని కోల్పోవడం బాధాకరం



*కారేపల్లి,డిసెంబర్ 28, ప్రభాతవార్త :*
అతి చిన్న వయస్సులో తమ తోటి ఉపాధ్యాయున్ని కోల్పోవడం బాధాకరమణి వారి కుటుంబానికి దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా కలగాలని మండల విద్యాశాఖ అధికారి జయరాజు గురువారం పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టీఎస్టీటీఎఫ్ సంఘ సభ్యులు బానోతు జగన్ దశదినకర్మలు గురువారం వెంకటయ్యతండాలో జరిగాయి. ఈ ఇష్టబంతి కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి జయరాజు, టీఎస్ టీటీఎఫ్ సంఘ సభ్యులు హాజరై జగన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తబ తొటి ఉపాధ్యాయున్ని కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి జగన్‌కి రావాల్సిన అన్ని రకాల సదుపాయాలు ఎంఈవో సహాకారంతో వారి కుటుంబానికి అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి బానోత్ శ్యామ్‌లాల్, ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ బానోత్ వీరునాయక్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అజ్మీర వీరునాయక్, రాష్ట్ర కార్యదర్శి భూక్యా కిషన్‌రాథోడ్, సింగరేణి మండల ప్రధాన కార్యదర్శి రమేష్, సింగరేణి మండల మాజీ ప్రధాన కార్యదర్శి కేలోత్ నరేష్, రమేష్, చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు వచ్చిన ప్రభుత్వం

**తొలి రోజు గ్రామ సభలు విజయవంతం**
**సిఎం సందేశం వినిపించిన**
**తహసీల్దార్,కమిషనర్,ఎంపిడివోలు**
**సభలకు హాజరైన ఎమ్మెల్యే**
**డా.రాఘమయి**



సత్తుపల్లి, డిసెంబర్ 28, (ప్రభాతవార్త): ప్రజలు కోరుకున్న విధంగానే ప్రజా పాలనను నేరుగా గ్రామాల్లోకే ప్రభుత్వాన్ని తీసుకొచ్చి ముఖ్యమంత్రి యనమల రేవంత్‌రెడ్డి మాట నిలబెట్టుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా పాలన గ్రామ సభలు ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన గ్రామ సభలో సత్తుపల్లి నియోజకవర్గంలో విజయవంతమైయ్యాయి. ముందుగా గ్రామ సభలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశాన్ని సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కె. సుజాత, మండలాల్లో ఎంపిడివోలు, తహసీల్దార్లు చదివి ప్రజలకు వినిపించారు. అనంతరం ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తానన్న గ్యారెంటీ పథకాలైన మహాలక్ష్మీ, గృహజ్యోతి, రైతు బరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాల కోసం ప్రజల దగ్గరి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. తొలిరోజు గురువారం సత్తుపల్లి మున్సిపాలిటీలోని 5, 6 వార్డులలో ప్రజల నుండి 595 దరఖాస్తులు రాగా, యాతాలకుంట చెరుకుపల్లి గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలలో 600 దరఖాస్తులు, వేంసూరు మండలంలో చౌడవరం గ్రామంలో నిర్వహించి గ్రామ సభలో దాదాపు 300 దరఖాస్తులు పైన అమలు చేస్తామని చెప్పిన పథకాలకు ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. పై గ్రామాలలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలకు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ హాజరై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభయహస్తం,6 గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్యారెంటీల ఫైలు పై సంతకం చేసి 48 గంటలు తిరగకుండానే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులైన వారందరికీ రాజీవ్ ఆరోగ్య పథకం కింద రూ. 10 లక్షల వైద్యం అమలు చేసి చరిత్ర సృష్టించారని ఆమె అన్నారు. అదే విధంగా మిగిలిన గ్యారెంటీలు ప్రజా పాలన గ్యారెంటీల ద్వారా ప్రజల వద్ద నుండి దరఖాస్తులు తీసుకొని అర్హులైనటువంటి వారందరికీ ఈ పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం స్వీకారం చుట్టిందని ఎమ్మెల్యే రాఘమయి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ప్రకారం చేసిన వాగ్దానాలు నెరవేర్చడానికి ప్రభుత్వాన్నే మీ ఇంటి ముందుకు తీసుకొచ్చారని, ప్రజా ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ యజ్ఞంలో మీరందరూ భాగస్వామ్యులై సద్వినియోగం చేసుకోవాలని డా. రాఘమయి కోరుతున్నారు. వేంసూరు మండలంలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభల్లో కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి ప్రజలకు వినిపించారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ గ్రామ సభల ద్వారా కింది స్థాయి మా రెవెన్యూ సిబ్బంది మీకు కావాల్సిన పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. గ్రామ సభలకు ముందుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన గ్రామ సభల బృహోత్తర కార్యమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సునీల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,వైస్‌చైర్ పర్సన్ తోట సుజలారాణి, ఎంపిడివో జయరామ్, ఎంపివో కృష్ణ,కౌన్సిలర్లు సూరిబాబు, దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలీ,మందపాటి పద్మజ్యోతి, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్‌రావు, చల్లగుళ్ల నర్సింహరావు,గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, మురికెట్టి సాంబశివరావు, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.





# సింగరేణిలో ఎగిరిన ఏఐటియుసి జెండా



సత్తుపల్లి, డిసెంబర్ 28, (ప్రభాతవార్త): సింగరేణి వ్యాప్తంగా 27న జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో సీపీఐ పార్టీ అనుబంధ ఏఐ టియుసి జెండా సింగరేణిలో ఎగిరింది. 11 ఏరియాలలో 13 కార్మిక సంఘాలు బరిలో ఉండగా, అన్ని ఏరియాల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్‌టియుసి, సిపిఐ పార్టీ అనుబంధ ఏఐటియుసి సంఘాల మధ్య తీవ్రస్థాయి పోటీ జరిగినా చివరికి అంతిమ విజయం మెజార్టీ ఓట్లతో సింగరేణిలో ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘంగా జెండా ఎగరేసింది. సత్తుపల్లి సింగరేణి జవీఆర్, కిష్టారం ఓసీలలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ ధార భీమయ్యలు, ఫిట్ సె క్రటరీ గోదా నర్సింహారావు, దమ్మాలపాటి నర్సింహారావు, భరణిల ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున కార్మికులు బాణా సంచా కాల్చి డీజే పాటలతో కార్మికులు సంబరాలు జరుపుకున్నారు. సింగరేణిని కాపాడుకుందా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కార్మికులు రంగులు జల్లుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. 80 సంవత్సరాల సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎన్నో చట్టాలు, హక్కులు సాధించిన ఘనత ఏఐటియుసిదే నని కార్మిక వర్గానికే శ్రీరామ రక్ష అని ఈ సంఘాన్ని గుర్తింపు సంఘంగా ఎన్నుకోవడం జరిగిందని దండు ఆదినారాయణ, సుధాకర్, భీమయ్యలు అ న్నారు. ఆనాటి దేవుళ్ల శేషగిరిరావు, విఠల్ రావు, కొమరయ్య, రాజిబాబు గౌడ్, బుల్లెద్దుల ఆనందం తదితర ఎంతో మంది అమర వీరుల త్యాగా లతో ఎరుపెక్కిన జెండా ఏఐటియుసి జెండా అనిఅన్నారు. సింగరేణివ్యాప్తంగా గుర్తింపు కార్మిక సంఘంగా విజయం సాధించిన ఈ సంఘాన్ని కార్మికులకు అంకితం చేస్తూ రాబోయే కాలంలో ఏఐటియుసి యూనియన్‌కు ప్రతి కార్మికుడు సహకరించాలనివారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి యోబు, ఆ సంఘం నాయకులు కాయితం వెంకటేశ్వరరావు, సూర్య ప్రకాష్, బి. సుధాకర్, శేఖర్, మల్లికార్జున్, నాగేశ్వరరావు, మోతీలాల్, భద్రు తదితర వారితో ఆపటు కార్మికులు పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొన్నారు. జేవీఆర్ ఓసీతో పాటు సింగరేణి క్వాటర్స్‌లలో కూడా కార్మికులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.




## ఘనంగా కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినత్సవం వేడుకలు



సత్తుపల్లి, డిసెంబర్ 28, (ప్రభాతవార్త): భారతజాతీయ కాంగ్రెస్‌పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో గురువారం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా. రాఘమయి కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. చరిత్రగలిగినటువంటి కాంగ్రెస్ పార్టీ దేశానికి పార్టీ చేసినటువంటి త్యాగాలు మరియు ఎంతో మంది మాజీ ప్రధానులు స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ, స్వర్గీయ ఇందిరాగాంధీ, స్వర్గీయ రాజీవ్ గాంధీ, స్వర్గీయ పీవీ. నర్సింహారావు తదితర ఎందరో మహానుభావులు కాంగ్రెస్ పార్టీకి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని ఆమె కొనియాడారు. దేశ స్వాతంత్రం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడి సాధించిందని అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కోసం పార్టీ ప్రముఖులు ఎంతో శ్రమించి రాష్ట్రంలో కాంగ్రెస్‌పాలనను తీసుకొచ్చారని ఆమె అన్నారు. నేడు రాష్ట్రంలో ఇ ందిరమ్మ పాలన ద్వారా ప్రజలు కోరుకున్న విధంగా రాష్ట్రంలో పేదలందరికీ పారదర్శక పాలన అందించి వారి అ భివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి అన్నారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కాంగ్రెస్ ప్రముఖులు కొత్తూరు ప్రభాకర్‌రావు, చల్లగుళ్ల నర్సింహారావు, కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి, మందపాటి పద్మజ్యోతి, దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి తదితర పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



బూర్గంపహాడ్ (ప్రభాతవార్త): గురువారం బూర్గంపహాడ్ మండల కేంద్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ వేడుకలు బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల కోసమే పనిచేస్తుందని, కాంగ్రెస్ పార్టీ పేదల అభివృద్ధి కోసమే పని చేస్తుందని, అటువంటి పార్టీ 138 సంవత్సరాలు పూర్తిచేసుకుని 139వ సంవత్సరంలోకి అడుగు పెట్టడం చాలా సంతోషంగా ఉందని, అలాగే తెలంగాణలో అధికారంలోకి వచ్చి రాగానే ఆరు గ్యారెంటీలో అమలు చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నానని, అనడానికి ఇది ఒక నిదర్శనం అని, ముందు ముందు ఇటువంటి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరెన్నో జరగాలని కోరుకుంటున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ టౌన్ అధ్యక్షులు మంద నాగరాజు, మాజీ ఎంపీటీసీ రోశిరెడ్డి, లక్ష్మీనారాయణ పుట్టి, బాదం రమేష్ రెడ్డి, బెల్లం కొండ రామారావు, మాజీ మండలాధ్యక్షుడు పులిపెల్లి సుధాకర్ రెడ్డి, భజన సతీష్, పాశి కంటి నాగ మురళి, పోలుకొండ ప్రభాకర్, కాంగ్రెస్ యువ నాయకులు వెంకటేష్, ఇంగువ రమేష్ గుంటక, శేశిరెడ్డి చందర్‌రావు, లక్ష్మణ్, కేసు పాక రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





**-జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ వెల్లడి**

**-ఆరెగూడెం గ్రామసభను సందర్శించిన జిల్లా కలెక్టర్, సిపి**

*నేలకొండపల్లి, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):*
అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా గురువారం ఆరెగూడెం గ్రామం నందు ప్రారంభమైన ప్రజాపాలన గ్రామసభను జిల్లా సిపి విష్ణు ఎస్ వారియర్‌తో కల్సి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ పథకాలకు ధరఖాస్తు చేసుకుంటున్న లబ్ధిదారుల నుంచి ధరఖాస్తులు తీసుకుని ఏయే పథకాలకు ధరఖాస్తు చేస్తున్నారో, ఎలా చేస్తున్నారో ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ధరఖాస్తు చేసుకుంటున్న లబ్దిదారులకు అధికారులు, సిబ్బంది తగిన అవగాహన కల్పిస్తూ ధరఖాస్తులు నింపాలన్నారు. అనంతరం లబ్దిదారులకు రసీదు అందచేయాలని ఆయన చెప్పారు. ప్రజాపాలన గ్రామసభ నిర్వాహణ ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ గ్రామ సర్పంచ్, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభయహస్తం ఆరు గ్యారెంటీల ధరఖాస్తులను ప్రతి కుటుంబానికి అందే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ జి.అనురాధబాయి, ఆర్ఐ ఐ.మాధవి, మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, ఏంపివో శివ, ఏఇవోలు అవినాష్, రామకృష్ణ, సాయినిఖిల, ఆరెగూడెం గ్రామ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ, ఉపసర్పంచ్ వడ్డే యుగంధర్, అంగన్‌వాడీలు, గ్రామదీపికలు, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల పథకం అమలుకు శ్రీకారం

*కామేపల్లి, (ప్రభాతవార్త):*
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొలువుదీరిన 20రోజుల్లోనే మేనిఫెస్టోలో ప్రకటించిన 6గ్యారంటీల పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలు వర్తిస్తాయని,ఇప్పటికే 2గ్యారంటీ పథకాలు అమలు జరుగుతున్నాయని ఇది నిజమైన పేదవాడి ప్రభుత్వమని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.కామేపల్లి మండలం జోగ్గూడెం, గరిడేపల్లి గ్రామాలలో గురువారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలలో పాల్గొని





మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... గతంలో ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీ హాయాంలోనే పేదలకు ఇండ్లు, రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108పథకాలు మంజూరైయ్యాయని, ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా పేదవాడిని గుర్తించలేకపోయారని, గత ప్రభుత్వ హాయాంలో పేదవాడు ఇంకా పేదవాడుగా, ధనవంతుడు ఇంకా ధనవంతుడుగా మారిపోయారని ఆరోపించారు.మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హాయాంలోనే పైరవీలకు, అక్రమాలకు ఆస్కారం లేకుండా నిజమైన అర్హుడికి ఇండ్లు, పెన్షన్‌లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు అవుతున్నాయని, గ్రామ సభలలో ధరఖాస్తులు ఇవ్వలేకపోయినప్పటికీ, మండల కార్యాలయంలో ఇవ్వవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని పేదల రాజ్యమంటే ఇందిరమ్మ రాజ్యం అని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జి.రవిబాబు, తహశీల్దార్ చల్లూరి సుధాకర్, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, ఏవో బి.తారాదేవి, ఎపీవో అద్దంకి శ్రీరాణి,పిఆర్ ఏఈ వాసు,సర్పంచులు జర్పుల భగవాన్, ధరావత్ రాంజీ నాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ,మాజీ ఎంపిటిసి భట్టు శంకర్‌నాయక్,మోతీలాల్,హేమ్లు,జ్యోతి,ట్రాన్స్ కో లైన్‌మెన్ ముడిక శ్రీనివాస్,ఏఇవో బి.మహేష్,ఇజిఎస్ ఇసి డి.వెంకటేశ్వర్లు ,పంచాయతీ కార్యదర్శులు డి.రమేష్,రాజేష్,భాస్కర్,వైద్య,పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు,సిసి సరోజని,ఎఫ్ఏ చంద్యా పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఆరు గ్యారంటీ స్కీంల అమలులో ప్రాధాన్యత ఇవ్వాలి

*కామేపల్లి, (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేయనున్న 6గ్యారంటీ స్కీంలలో దివ్యాంగులకు అధిక ప్రాధాన్యతను నివ్వాలని దివ్యాంగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సపావట్ కిషన్ కోరారు.కామేపల్లి మండలం టేకులతండాలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని దివ్యాంగుల సమస్యలను పరిష్కరించి సదుపాయాలను కల్పించి ఆదుకోవాలని తహశీల్దార్ చల్లూరి సుధాకర్, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డిలకు విన్నవించారు.ప్రధానంగా దివ్యాంగులకు పెన్షన్లు, ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు, గ్యాస్ సిలిండర్లు, ఆరోగ్యశ్రీకార్డులు, ప్రత్యేక గుర్తింపు కార్డులను అందజేయాలని కోరారు.దివ్యాంగులు ప్రజా పాలన గ్రామ సభలలో పాల్గొని 6గ్యారంటీ స్కీంల ద్వారా లబ్ధిపొందేందుకు ధరఖాస్తు చేసుకోవాలని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కిషన్ నాయక్ కోరారు.ఆయా అంశాలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేయడం జరుగుతుందని అధికారులు స్పష్టం చేసిన్నట్లు కిషన్ తెలిపారు.




## ప్రజాపాలనకు ధరఖాస్తుల వెల్లువ

**-తొలిరోజు 753 దరఖాస్తులు**



*నేలకొండపల్లి, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):*
ఆరెగూడెం, కోనాయిగూడెం, సదాశివపురం గ్రామాలలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. తొలిరోజు మూడు గ్రామాలలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలలో ప్రజల నుంచి 753 ధరఖాస్తులు వచ్చాయని నేలకొండపల్లి మండల తహసీల్దార్ జి.అనురాధబాయి తెలిపారు. ఆరెగూడెం గ్రామం నుంచి 292 ధరఖాస్తులు, కోనాయిగూడెం నుంచి 270 ధరఖాస్తులు, సదాశివపురం నుంచి 191 ధరఖాస్తులు అందాయని చెప్పారు. ప్రజాపాలన గ్రామసభ నిర్వాహణ ఏర్పాట్ల పట్ల గ్రామస్తులకు ముందుగానే సమాచారం అందించి ధరఖాస్తులు అందచేస్తున్నట్లు చెప్పారు. గ్రామసభకు వచ్చిన లబ్దిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు అధికారులు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల స్పెషలాఫీసర్, జిల్లా ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్, నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, ఏంపివో శివ, మండల ఏవో దేశబోయిన అరుణకుమారి, ఆర్ఐ మాధవి, ఏపివో ఆర్.సునిత, ఈసి శేషగిరిరావు, ఏఇవోలు దుర్గభవాని, శిరీష, అవినాష్, రామకృష్ణ, సాయినిఖిల, గ్రామ సర్పంచ్‌లు దొనకొండ రామకృష్ణ, పెంటమళ్ళ పుల్లమ్మ, యాతాకుల లక్ష్మి, అంగన్‌వాడి కార్యకర్తలు, గ్రామదీపికలు, వివిద ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు కామేపల్లిలో నగర సంకీర్తన

*కామేపల్లి, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):*
శ్రీరాముడు జన్మస్థలం అయోధ్య నుండి అక్షింతలు వచ్చిన సందర్భంగా శుక్రవారం కామేపల్లి మండల కేంద్రంలో ఉదయం 9గంటలకు శ్రీరాముని నగర సంకీర్తన నిర్వహిస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు,రామకృష్ణాపురం సర్పంచ్ జర్పుల రామారావు గురువారం తెలిపారు.నగర సంకీర్తన అనంతరం శ్రీరాముని అక్షింతలు గ్రామ పంచాయితీలకు అందజేస్తామని వెల్లడించారు.ప్రతి గ్రామ పంచాయితీ నుంచి గ్రామ పెద్దలు వచ్చి అక్షింతలు తీసుకొని వెళ్ళాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అవధూతేంద్ర భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజి, సభ్యులు నాగుబండి హన్మంతరావు, అమిరినేని దయానంద్, భూక్యా శ్రీనునాయక్, భాగం రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# టెండర్ వేస్తే దాడులా?

## పాత బస్టాండ్ వద్ద నిత్య ఘర్షణలు

## చోద్యం చూస్తున్న పోలీసులు

ఖమ్మం, ప్రభాతవార్త

అక్కడ వారు చేసేదే శాసనం.. చెప్పిందే వేదం. మాట వినకుంటే దాడులు, బహిష్కరణలు. ఇదంతా ఎక్కడో మారుమూల ప్రాంతాలలో జరుగుతున్నది కాదు. ఖమ్మం పట్టణ నడిబొడ్డున ఉన్న పాత బస్టాండ్ ప్రాంతంలో జరుగుతున్న తంతు. గత కొన్ని ఏళ్లుగా ఖమ్మం పాత బస్టాండ్ ప్రాంతంలో కొందరు వ్యాపారులు పండ్ల వ్యాపారం చేసుకుంటుండగా వారిలో కొందరు వ్యక్తులు ఈ అరాచకాలకు కారణం అవుతున్నారు. గత 20,30 ఏళ్లుగా స్థానికంగా వ్యాపారం చేసుకుని జీవించే కొందరిపై అనేక రకాలుగా జులూం చేస్తూ ప్రశ్నిస్తే దాడులకు సైతం పాల్పడుతున్నట్లు బాధితులు వాపోతున్నారు.తమ మాట వినని వారిని ఆ ప్రాంతం నుండి బహిష్కరిస్తున్న తీరు అక్కడి అరాచకాలకు అద్దం పడుతుంది. ముఖ్యంగా ఈ ఏడాది మే నెలలో టీఎస్ ఆర్టీసీ ఖమ్మం పాత




బస్టాండ్ నందు ఆర్టీసీ వారి స్థలంలో సొంతగా రూములు నిర్మించుకొని ఐదేళ్లకు గాను అద్దె చెల్లించి వ్యాపారాలు చేసుకునే విధంగా 16 షాపులకు గాను ఈ టెండర్ నోటిఫికేషన్ ఇవ్వడంతో గత ఎన్నో ఏళ్లుగా స్థానికంగా వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న కొందరు వ్యక్తులు టెండర్‌లో పాల్గొని టెండర్ దక్కించుకోగా కొందరు వ్యక్తులు వారిపై దాడి చేసి వారు ఎన్నో ఏళ్లుగా వ్యాపారం చేసుకునే స్థలాన్ని ఆక్రమించి ఆ ప్రాంతం నుండి బహిష్కరించారని, దాంతో స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో వారిపై ఫిర్యాదు చేయగా కనీసం పట్టించుకోకుండా అక్రమార్కులకే వత్తాసు పలికారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తీవ్ర నేర చరిత గల కొందరు వ్యక్తులు ప్రమేయంతోనే ఈ దాడులు జరుగుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా పోలీసు ఉన్నతాధికారులు వారిఆగడాలను అరికట్టి వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు : ఎస్పీ

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 28 – ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణలో భాగంగా జిల్లాలోని 23 మండలాల్లోని 83 గ్రామాల్లో, 23 మునర్సిపల్ వార్డుల్లో మొత్తం 106 కేంద్రాల్లో పటిష్టమై న బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ వెల్లడించారు. మొత్తం 25087 ధరఖాస్తులను సంబంధిత అధికారులు స్వీకరించడం జరిగిందని, జనవరి 6వ తేదీ వరకు జరిగే ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసే కేంద్రాల వద్ద ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్‌శాఖ తరపున అన్ని రకాల భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు.

## కార్మికులకు కృతజ్ఞతలు

కొత్తగూడెం, డిసెంబర్ 28 – ప్రభాతవార్త:

సింగరేణి వ్యాప్తంగా నిన్న జరిగిన యూనియన్ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ సంఘం ఆరు ఏరియాల్లో విజయం సాధించిందని, కొత్తగూడెం ఏరియా, కార్పోరేట్, ఇల్లెందు, మనుగూరు, భూపాలపల్లి, ఆర్‌జీ3లలో ఐఎన్‌టీయూసీ విజయకేతనం ఎగురవేసిందని, ఇందుకు సహకరించిన కార్మికులకు నాయకులు కృతజ్ఞతలు తలెఇపారు. ఏరియా లోని నాయకు లు ఎండీ రజాక్ ఐఎన్‌టీయూసీ నాయకులను మర్యాద పూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. పీవీకే 5 షాఫ్ట్, జీకేవో సీపీ, జీఎం ఆఫీస్, ఏరియా వర్క్‌షాప్, డిపార్ట్‌మెంట్‌లలో ఉద్యో గులందరినీ కలిసి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. గెలుపునకు కృషి చేసిన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, శంకర్ నాయక్, చీకటి కార్తీక్‌కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సమర్థవంతంగా పోలీస్ యంత్రాంగం పనిచేసింది

### - అసెంబ్లీ ఎన్నికలను సమిష్టి కృషితో సక్సెస్ చేశాం

### - ఇయర్ రౌండప్ పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 28 – ప్రభాతవార్త:

గురువారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన ఇయర్ రౌండప్ సంబంధించి పుసనతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇయర్ రౌండర్ 2023లో పోలీసుల పనితీరును, కేసుల తీరును వివరించారు. గత ఏడాది కంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో క్రైం రేట్ 0.35 శాతం పెరిగిందని, 2022 ఏడాదిలో 5274 కేసులు నమోదు కాగా 2023 ఏడాది 5293 కేసులు నమోదైనట్లు జిల్లాలోని శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ముందున్నారన్నారు. 2023 ఏడాదిలో దొంగతనాలు 379 కేసులు నమోదు కాగా ప్రపర్టీ లాస్ రూ.4,27,51,847 జరిగిందన్నారు. వాటిలో 228 కేసుల్లో గుర్తించి నింధితుల నుంచి రికవరీ చేసినవి రూ.1,23,33,206 సొత్తును 29 శాతం రికవరీ స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ ఏడాదిలో జిల్లా వ్యాప్తంగా 73 (ఎన్‌డీపీఎస్) గంజాయి అక్రమ రవాణా కేసులు కాగా వాటిలో రూ,11,62,13,175ల విలువైన 1734.007 కేజీల గంజాయిని పట్టుకున్నామని,



అందుకు కారణమైన 142 మందిని అరెస్టు చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. గత ఏడాది 2022లో 49 కేసుల్లో రూ.4,79,80,000 విలువైన 2398.995 కేజీల గంజాయిని పట్టుకున్నామని, గతంలో కంటే ఈ ఏడాది 24 కేసులు ఎక్కువగా నమోదయ్యాయని అన్నారు. సైబర్ నేరాలు ఈ ఏడాది 138 కేసులు నమోదు కాగా వాటిలో రూ.4,76,16,190 బాధితులుకు అందజేశామన్నారు. మావోయిస్టులు 80 మందిని అరెస్టు చేసినట్లు వారిపై 43 కేసుల్లో నింధితులుగా ఉన్నారని పేర్కొన్నారు. వారిలో మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబర్1, ఎల్‌వోఎస్ కమాండర్ 3, ఎల్‌వోఎస్ డిప్యూటీ కమాండర్ 1, ఎల్‌వోఎస్ మెంబర్ 1, మావోయిస్టు పార్టీ మెంబర్లు 3, డివిజినల్ కమిటీ సెక్రటరీ ఎన్‌డీ 1, మావోయిస్టు కొరియర్లు 34 మంది, మిలీషియన్ సభ్యులు 28 మంది, సానుభూతిపరులు 8 మందిని అరెస్టు అయినట్లు తెలిపారు. మావోయిస్టులు 5 సరెంబర్ అయ్యారని, వారిలో దళ సభ్యులు 2, పార్టీ మెంబర్ మణుగూరు ఏరియా 1 లొంగిపోయిన వారిలో ఉన్నారని తెలిపారు. మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్నవి ఈ ఏడాదిలో ఎస్‌ఎల్‌ఆర్1, సింగిల్ షాట్‌గన్ 1, తపంచా 1, రివాల్వర్ (22)-1, ల్యాండ్ మైన్స్ 2, జెలెటిన్ స్టిక్స్ 142, డిటోనేటర్లు 532, కార్డెక్స్ వైర్ 375 మీటర్లు, కరపత్రాలు 234, సెల్‌ఫోన్‌లు 6, కారు (1), ట్రాక్టర్1, నగదు రూ.24,45,600 మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా నవంబర్

పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి ఎలాంటి ఆస్తినష్టం, ప్రాణనష్టం లేకుండా చర్యలు చేపట్టామని, అందుకు చాలా ఆనందంగా ఉందని అందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల్లో ప్రజలు ఓటు వేసేలా చేయడం శాంతిభద్రతల విషయంలో ప్రజలకు అన్ని విధాల అండగా ఉన్నందుకు గర్వంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, సైబర్ క్రైం డీఎస్పీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
తిరుమలాయపాలెం,
కూసుమంచి,
మధిర
మధిర టౌన్
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# ప్రజాపాలన కార్యక్రమం తొలిరోజు విజయవంతం

**- హర్షం వ్యక్తం చేసిన కలెక్టర్**

కొత్తగూడెం, డిసెంబర్ 28 - (ప్రభాతవార్త):

ప్రజాపాలన కార్యక్రమం తొలిరోజు విజయవంతం కావడం పట్ల కలెక్టర్ ప్రియాంక ఆల హర్షం వ్యక్తం చేశారు. తొలిరోజంతా ఉత్సాహంతో రానున్న ఏడు రోజులు పాటు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని ఆమె సూచించారు. ప్రజా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించడానికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ప్రజాపాలన అని ఆమె చెప్పారు. గ్రామసభల్లో ధరఖాస్తులు స్వీకరణకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని మొత్తం 481 గ్రామ పంచాయతీలు, నాలుగు మున్సిపాలిటీల్లో గురువారం ప్రారంభమైన ఈ ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో ధరఖాస్తులు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణ ద్వారా ప్రభుత్వం ప్రకటించిన ఐదు గ్యారెంటీలైన మహాలక్ష్మీ, గృహలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. తొలిరోజు 83 పంచాయతీలు, 23 మున్సిపాలిటీ వార్డుల్లో గ్రామ సభలు నిర్వహించామని, 52880 కుటుంబాల నుంచి 25087 ధరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. స్వీకరించిన ప్రతి



ధరఖాస్తుకు బాధ్యతకు రసీదు అందజేయడంతో పాటు రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజు రెండు షిఫ్టుల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిరాక్సు కేంద్రాలపై పర్యవేక్షణ చేయాలని, ఎవరైనా ఎక్కువ వసూలు చేస్తే సంబంధిత తహసీల్దార్, ఎంపీడీవో, ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని అన్నారు.

# వైభవోపేతంగా శ్రీరామపునర్వసు దీక్ష విరమణ

**-శ్రీరామ దీక్షితుల శరణుఘోషతో మారుమ్రోగిన భద్రగిరి**

భద్రాచలం కల్చరల్, (ప్రభాతవార్త :

శ్రీసీతారామచంద్రస్వామి వారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం రోజైన డిశంబర్ 1వ తేదీన అనేకమంది భక్తులు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం





శ్రీరామదీక్షను స్వీకరించారు. 27 రోజుల దీక్ష అనంతరం గురువారం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని దీక్షితులందరూ దీక్ష విరమణకు భద్రాద్రి దేవస్థాన సన్నిధికి పోటెత్తారు. స్థానికులు గురువారం ఉదయాన్నే దేవస్థానంలోని బేడామండపంలో ఇరుముడిని కట్టుకోగా సుదూర ప్రాంతాలలో గల శ్రీరామదీక్షితులు వారి స్వస్థలాల్లో ఇరుముడిని కట్టుకుని బుధవారం సాయంత్రానికి భద్రాచలం చేరుకుని గురువారం ఉదయాన్నే పవిత్ర గోదావరి పుణ్యస్నానమాచరించి దేవస్థానం సన్నిధికి చేరుకున్నారు. దీక్షితులందరూ అర్చకస్వాముల మంత్రోచ్ఛరణాల నడుమ ఇరుముడిని కట్టుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్.రమాదేవి పాల్గొని శ్రీస్వామి వారి పాదుకలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పాదకులను శిరస్సుపై ధరించి స్వాముల గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈవో ముందు నడుస్తుండగా వెనుక రామదీక్షితులు నడుస్తూ మూడు సార్లు గిరి ప్రదక్షణ చేసి, దేవస్థానంలోకి చేరుకుని అంతరాలయం చుట్టూ రెండు సార్లు ప్రదక్షణ చేసి రామదీక్షితులు శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.





అనంతరం నేరుగా భద్రుని కోవెల వద్దకు వెళ్ళి ఇరుముడిని సమర్పించి దీక్షను విరమించుకున్నారు. సాయంత్రం దేవస్థానంలో దీక్షితులందరూ శ్రీస్వామి వారి వెండి రథ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గిరిజనాభివృద్ధే ధ్యేయం

**-మత్స్య సొసైటీ ద్వారా అభివృద్ధి చెందాలి**

**-ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

చర్ల ప్రభాతవార్త:

నిరుపేదలైన గిరిజన మత్స్య సొసైటీ సభ్యులు చేపల వృత్తి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఐటీడీఏ ద్వారా అన్ని సౌకర్యాలు కల్పించి వారి కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం చర్ల మండలంలోని పెద్ద ముడిసిలేరు గ్రామంలో ఏర్పాటు చేసుకున్న ట్రైబల్ ఫిషరీ సొసైటీ సభ్యులకు ఎంఎస్ఎంఈ పథకం కింద మంజూరైన రూ.33లక్షలను సొసైటీ సభ్యులకు అందించారు. తాలిపేరు ప్రాజెక్టులో చేపలవృత్తి ద్వారా జీవనోపాధి సాగించుకుంటున్నందున వారు సులభంగా చేపలు పట్టుకోవడానికి వలలు, మర బోట్లు, మోపెడ్ బండ్లు, చేపలు మార్కెట్‌కి తరలించడానికి వాహనాన్ని ఆయన సొసైటీకి మంజూరు చేశారు. అనంతరం ఆయన సొసైటీ సభ్యులతో మాట్లాడుతూ.. నిరుపేదలైన గిరిజనులు వారికి నచ్చిన రీతిలో జీవనోపాధి సాగించుకుంటూ కుటుంబాన్ని పోషించుకోవడానికి సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల ద్వారా వారికి నచ్చిన వృత్తిని ఎంచుకొని కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని ఉద్దేశంతో పెద ముడిసిలేరు గిరిజన రైతులు చేపలు పట్టుకుంటూ జీవనం సాగించుకుంటున్నందున తొంభై మంది గిరిజన మత్స్యకారులకు 30లక్షల రుణము ఈ పథకం ద్వారా అందించడం జరిగిందని, దీంట్లో 20 లక్షలు సబ్సీడీ కాగా మిగిలిన 10 లక్షలు బ్యాంకు రుణము అని అన్నారు. మూడు లోల సొసైటీ సభ్యులు సమకూర్చడంతో వారు చేపలు పట్టుకొని జీవనం సాగించుకుంటున్నారని వీరిని ఆదర్శంగా తీసుకొని మరికొందరు గిరిజనులు ఇటువంటి వృత్తిని ఎంచుకొని కుటుంబాలను పోషించుకోవాలని అన్నారు. అలాగే సొంతంగా చేపల చెరువులు ఏర్పాటు చేసుకునే గిరిజన రైతులకు తప్పనిసరిగా సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల పథకాల ద్వారా సబ్సిడీపై రుణాలు అందిస్తామని, ఎవరైనా గిరిజన రైతులు ఉంటే వారి యొక్క వివరాలు సేకరించాలని ఫిషరీస్ డెవలప్మెంట్ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిఓ అశోక్ కుమార్, డిఎస్ఓ ప్రభాకర్ రావు, ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ రాంబాబు, సొసైటీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కృష్ణయ్య మృతి

**- కన్నీటి పర్యంతమై పాడెమోసిన ఎమ్మెల్యే**

జూలూరుపాడు, డిసెంబర్ 28 - (ప్రభాతవార్త):



మండల పరిధిలోని బేతాళపాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ మండల అధ్యక్షుడు బొడ్డు కృష్ణయ్య (67) గురువారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. ఇటీవల అనారోగ్యానికి గురై కోలుకున్న ఆయన బుధవారం సాయంత్రం అకస్మాత్తుగా గుండెపోటుకు గురి కావడంతో కుటుంబ సభ్యులు చికిత్స కోసం కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉండే కృష్ణయ్య మృతి చెందారని వార్త తెలియడంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి, చండ్రుగొండ, ఏన్కూరు మండలాల నుంచి బంధుమిత్రులు, అభిమానులు అందరూ వచ్చి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అక్కడికి చేరుకొని నివాళులర్పించారు. ఇటీవల తన విజయానికి ఎంతో కృషి చేసిన బొడ్డు కృష్ణయ్య మృతి చెందాడని సమాచారం తెలియడం చాలా బాధాకరమని అన్నారు. ఒక్కసారిగా ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని అన్నారు. మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, లేళ్ల వెంకటరెడ్డి, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కొదుమూరి కోటేశ్వరరావు, మంగీలాల్ నాయక్, మధుసూధన్‌రావు, ఆరెం రామయ్య, తొండపు సత్యనారాయణ, అక్కినేని సురేందర్, వేముల కృష్ణప్రసాద్, కొమ్మినేని పాండురంగారావు తదితరులు ఉన్నారు.

## మండలంలో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం

**- ప్రజల నుంచి ధరఖాస్తుల స్వీకరణ**

జూలూరుపాడు, డిసెంబర్ 28 - (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం మండలంలో గురువారం ప్రారంభించారు. ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. మండలంలోని అనంతారం పంచాయతీలో 186, గురవాగు తండాలో 126, నల్లబండబోడు 60, శంభునిగూడెం పంచాయతీలో 100 మొత్తం 472 ధరఖాస్తులనుస్వీకరించారు. కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి బీమ్లా నాయక్ పర్యవేక్షించారు. తహసీల్దార్ శారద, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏవో రఘుదీపిక, ఎంపీవో తులసీరాం, సర్పంచ్‌లు ఎదళ్లపల్లి కళాశ్రీ, దొడనడ రామారావు, ముక్తి నరసింహారావు, బోజియా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, ఎల్లంకి కృష్ణయ్య పాల్గొన్నారు.



## టాస్క్‌ఫోర్స్ దాడులలో పేకాటరాయుళ్ళు అరెస్ట్

అన్నపురెడ్డిపల్లి, డిసెంబరు 28, (ప్రభాతవార్త

మండల పరిధిలోని గుంపెన శివారులో గురువారం టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడి చేసి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ 18,790 రూపాయల నగదుతో పాటు నలుగురు వ్యక్తులను, ఐదు సెల్ ఫోన్‌లను, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని స్థానిక స్టేషన్‌లో అప్పగించటం జరిగిందన్నారు. ఈ దాడులలో ఎస్సై ప్రవీణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం

**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

దేవరుప్పుల, డిసెంబరు 28 (ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలంలోని ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం చిప్పరాళ్ల బండతండాలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోనియాగాంధీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో రెండు ఇప్పటికే నెరవేర్చిందని, మిగిలిన గ్యారంటీ పథకాలు ప్రజలకు చేరేవిధంగా శ్రీకారం చుట్టిందని, ప్రజలు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, తండా ప్రజలు పాల్గొన్నారు.